

# నేటిధాత్రి®

21st ANNIVERSARY 2004-2025
తెలుగు వార్త పత్రిక

ఆదివారం 8-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 267 రూ॥ 6.00



## పార్టీని, ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు?

# ఆ నలుగురు.. అసలు కోవర్టులు!?



మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




# రేవంత్ రెడ్డి సర్కార్ వార్తలు మోస్తున్న లీకు కాకులు?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# కోవర్ట్‌లే కాంగ్రెస్ కొంప ముంచుతున్నారు?

- ఎప్పటికప్పుడు వార్తలు చేరవేస్తున్న ద్రోహులు?
- తిన్నింటి వాసాలు అప్పుడే లెక్కపెడుతున్నారు?
- బాధ్యతలు మర్చిపోయి లీకులివ్వడంలో మునిగి తెలిపోతున్నారు?
- పదవులు పొందినా పాత వాసనలు పోలేదు?
- వెనుకటి కోవర్ట్ గుణాలు మానుకోలేదు?
- క్యాబినెట్ ర్యాంక్ లొచ్చినా లోబి తనం పోలేదు?
- నమ్మిన వారికి వెన్నుపోటు మానుకోలేకపోతున్నారు?
- ఇప్పటికే అర్హతకు మించి పదవులు పొందారు?
- పార్టీ ని, ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు?
- చీమ చిట్టుక్కు మనక ముందే లీకులు చేరవేస్తున్నారు?
- సీఎం రేవంత్ ను నమ్మించి మోసం చేస్తున్నారు?
- పెద్దలుగా చెలామణి అయ్యి సీఎం రేవంత్ రెడ్డి పక్కన చేరారు?
- పదవులు పొంది ప్రతిపక్షం కోసం పని చేస్తున్నారు?

# అధికారం లోకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి కే ఎసరు పెట్టాలని చూస్తున్నారు?

- ఎవరు నమ్మకస్తులో, ఎవరు కాదో తెలుసుకోలేక రేవంత్ సతమతమౌతున్నారు?
- అధికారులతో అంట కాగుతూ అసలు సమాచారం ముందే సేకరిస్తున్నారు?
- క్షణాలలో ప్రతిపక్షానికి ఉప్పందిస్తున్నారు?
- రహస్యంగా ఉంచాల్సిన వాళ్లే బహిర్గతం చేస్తున్నారు?
- అవసరం లేని విషయాలలో తలదూర్చుతున్నారు?
- బాధ్యతలు పక్కన పెట్టి బద్మాష్ పనులు చేస్తున్నారు?
- మోసగాళ్ళను నమ్మి సీఎం రేవంత్ బాధపడుతున్నారా?
- మంత్రి వర్గంలో కొంత మంది అలాగే వున్నారు?
- ఇద్దరు, ముగ్గురు తప్ప ప్రతిపక్షం విమర్శలకు సమాధానం చెప్పడం లేదు?
- ప్రతి దానికి సీఎం రేవంత్ రెడ్డే సమాధానం చెప్పాల్సి వస్తోంది?
- కూర్చున్న కొమ్మనే నరుకుంటున్నారు?
- ఆదరించి అన్నం పెట్టిన వారికే సున్నం పెట్టే వాళ్ళుంటారు?
- నమ్మించి నట్టేట ముంచే వాళ్ళు నమ్మకంగా నటిస్తారు?
- వాళ్ళు ఎవరో ఇప్పటికైనా సీఎం గుర్తించి పక్కన పెట్టకపోతే కష్టం?
- కాంగ్రెస్ పార్టీ రాజకీయ భవిష్యత్తుకు నష్టం?

హైదరాబాద్, నేటిధాత్రి:

బుద్ది చెప్పాలనకున్నప్పుడు గుద్ది చెప్పినా తప్పులేదని వేమన ఓ పద్యంలో చెబుతాడు. మంచి చెయానుకున్న వారు అలాగే వుండాలి. కాని సమాజంలో మంచి తనం వున్న వాళ్లుంటారు. చెడు గుణం కల్గిన వారుంటారు. ఈ ఇద్దరే కాకుండా మరో రకంగా కూడా వుంటారు. వాళ్లే అవకాశవాదులు. మంచి తనం ముసుగేసుకొని చెడును స్వభావం మెండుగా వున్న వారు వుంటారు. వాళ్ల మాటలు తియ్యగా వుంటాయి. నమ్మేలా వుంటాయి. నంగనాని మాటలు చెప్పినా వినసొంపుగా చెబుతారు. తర్వాత గోతులు తీస్తారు. ఎందుకంటే అబద్దాలు ఎంతో అందంగా వుంటాయి. వినడానికి కూడా చాలా అందంగా వుంటాయి. మంచి మాటలు కొంచెం కటువుగా వుంటాయి. కాని వాటిని వినడానికి చాలా మంది ఇష్టపడరు. అందుకే మంచి తనం ముసుగేసుకున్న వారు దూరి పోతుంటారు. అభినవ నారద మునీంద్రులుగా కనిపిస్తుంటారు. కాని వారు తవ్వే గోతులు తెలుసుకునే లోపు పుణ్యం పూర్తవుతుంది. ఇలాంటి వారిని ముందే గుర్తిస్తేగాని సమాజం బాగు పడదు. వ్యవస్ధలు ముందుకు పోవు. సరిగ్గా ఇలాంటి వారే కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరిపోయారు. సహజంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోళా శంకరుడు లాంటి వారు. ఆయనకు అందర్నీ నమ్మడం అలవాటు. దాని వల్ల కూడా ఆయన ఇబ్బందులు ఎదుర్కొన సందర్భాలు గతంలో వున్నాయి. ఇప్పుడు కనిపిస్తున్నాయి. సిఎం. రేవంత్ రెడ్డి ఎంత నిక్కచ్చిగా వుంటారో తెలియంది కాదు. అయినా అలాంటి మంచి మనిషిని కూడా సులువుగా బోల్తా కొట్టించిన వారు కూడా ఆయన చుట్టు కొంత మంది వున్నారు. నిజం చెప్పాలంటే వారిని సిఎం. రేవంత్ రెడ్డి గుడ్డిగా నమ్మారన్న మాటలు కూడా ఇప్పుడు వినిపిస్తున్నాయి. ఎక్కడ నమ్మకం ఎక్కువ వుంటుందో అక్కడే ఎక్కువ మోసానికి తావుంటుందని పెద్దలు ఏనాడో చెప్పారు. ఇప్పుడు అదే నిజమౌతోంది. తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ రెడ్డి సూపర్ పవర్ అని తెలిసిన తర్వాత ఆయన వద్దకు చేరిన వారు కొంత మంది వున్నారు. అంతకు ముందు రేవంత్ రెడ్డిని కూడా విమర్శించిన వారు ఆయన చుట్టూ చేరిపోయారు. వారికి అబద్దాలు అల్లడం నోరుతో పెట్టిన విద్య కలిగిన వారున్నారు. వార్తలను సృష్టించి నమ్మించడం అలవాటు చేసుకున్నారు. నిజాలు ఎప్పుడూ వారు చెప్పరు. కాని మసిబూసి మారెడు కాయ చేయడంలో సిద్దహస్తులు. అందుకే వారిని సిఎం. రేవంత్ రెడ్డి బాగా నమ్మారని అంటారు. అందులో ఒకరిని రేవంత్ రెడ్డి సిఎం. అయ్యాక తనకు అత్యంత సన్నిహితంగా మెదిలే పదవిలో కూర్చోబెట్టుకున్నారు. అయినా వారిలో ఆశ తీరలేదు. సంపాదన మీద ఆశ చావలేదు. పదవితో వారికి సంతృప్తి కలగలేదు. సంపాదన పెరిగే మార్గం కనిపించలేదు. దాంతో కోవర్టు అవతారమెత్తినట్లు తేలింది. వెంటనే అనుమానం వచ్చిన సిఎం. రేవంత్ రెడ్డి ఆ వ్యక్తిని పక్కన పెట్టాలనుకున్నారు. అందులోనూ సిఎం. తన మంచితనాన్నే చాటుకున్నారు. పూర్తిగా పక్కన పెట్టకుండా ఓ రాజ్యాంగబద్ధ పదవి కట్టబెట్టి మరీ దూరం పెట్టారు. ఇక్కడ కూడా సిఎం. రేవంత్ రెడ్డి మంచి తనం ఆ వ్యక్తికి కనిపించలేదు. తన వ్యవహార శైలిని మార్చుకోలేదు. క్యాబినేట్ ర్యాంక్ పదవి ఇచ్చినా ఆ వ్యక్తిలో మార్పు రాలేదు. కాంగ్రెస్ ఇంటి మీద వాలిన కాకి, ప్రతిపక్షాల ఇంటి మీద వాలొద్దన్నంతగా నిక్కచ్చి రాజకీయాలు చేసే రేవంత్‌రెడ్డికే సవాలు విసిరేటు వంటి పనులు ఆ వ్యక్తి చేస్తున్నట్లు మళ్లీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ వ్యక్తికి తోడుగా మరో అవకాశ వాది కూడా అదే దారిలో నడుస్తున్నట్లు కూడా సమాచారం అందుతోంది. బిఆర్‌ఎస్ పదేళ్ల కాలం పాటు అదికారంలో వున్నప్పుడు ఆ వ్యక్తి పదవులు కోరుకున్నా తీరలేదు. పైగా ఆ వ్యక్తి అత్యాశలను గమనించి పార్టీ ఆ వ్యక్తిని తప్పించాలనుకున్నది. అక్కడనుంచి తరిమేసింది. ఒక రకంగా పక్కన పెట్టేసింది . రాష్ట్రంలో ఆ సమయానికి కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం మొదలైంది. మెల్లిగా ఆ వ్యక్తి కాంగ్రెస్ పార్టీకి ముఖ్యంగా సిఎం. రేవంత్ రెడ్డి వద్దకు చేరుకున్నారు. తాను ఎంత చేసినా బిఆర్‌ఎస్ నాయకులు తనకు అన్యాయం చేశారని మొసలి కన్నీళ్లు పెట్టుకున్నట్లు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. అలా సిఎం. రేవంత్ రెడ్డికి దగ్గరైనా ఆ వక్తి వల్ల కాంగ్రెస్‌కు ఒరిగిందేమీ లేదు. ఆ సమయంలో నిర్భయంగా కాంగ్రెస్‌కు ముందుండి ప్రచారం చేసింది లేదు. కాని నేనున్నాన్నట్లు మాత్రమే వ్యవహరిస్తూనే వచ్చారు. అంటీ ముట్టనట్లే వుంటూ వచ్చారు. పార్టీ ముద్ర తన మీద పడకుండా చూసుకుంటూ వచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన తర్వాత పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు పాత్ర వుందని చెప్పుకోవడం, సిఎం. రేవంత్ రెడ్డితో పదవి పొందడం అన్నీ జరిగిపోయాయి. అయినా ఆ వ్యక్తికి విశ్వాసం లేదన్న మాటలే ప్రభుత్వ వర్గాలలో వినిపిస్తున్నాయి. కొంత కాలం సిఎం. రేవంత్‌కు అత్యంత సన్నిహితంగా మెలిగిన వ్యక్తికి, ఈ వార్తలోని మరో వ్యక్తికి మరింత దోస్తానా పెరిగింది. ప్రభుత్వంలో జరిగే ప్రతి విషయాన్ని ఆరా తీయడం, దానిని ప్రతిపక్షాలకు చేరవేయడం మొదలైందని తెలుస్తోంది. ప్రభుత్వం దృష్టికి కూడా వచ్చినట్లు సమాచారం. అందుకే ఇటీవల సిఎం. రేవంత్‌రెడ్డి ఎంత నమ్మకస్తుడైనా సరే మాట వరుసకు కూడా ప్రభుత్వ విషయాలు బైటకు రాకుండా చూసుకుంటున్నారు. ఇదిలా వుంటే మంత్రి వర్గంలో వున్న కొంత మంది మంత్రుల్లో కూడా కోవర్డులున్నారన్న మాటలు వినిపిస్తున్నాయి. సిఎం. రేవంత్ రెడ్డి ప్రజల్లో చులకన కావాలనే చూస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి సంబంధించిన వార్తలు బైటకు వెళ్లినా, ప్రభుత్వం మీద ప్రతిపక్ష బిఆర్‌ఎస్ ఆరోపణలు చేస్తున్నా చాలా మంది మంత్రులు సైలెంట్‌గా వుంటున్నారు. ప్రభుత్వం అబాసుపాలైతే తమ రాజకీయ జీవితం కూడా ఇబ్బందుల్లో పడుతుందన్న ఆందోళన ఆ మంత్రులలో లేకుండాపోతోంది. వచ్చేది కూడా మన ప్రభుత్వమే..మళ్లీకాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని సిఎం. రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలను మంత్రులే నమ్మనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టింపు లేనట్లు వుంటున్నారు. సిఎం. రేవంత్‌రెడ్డి మీద ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు తిప్పికొట్టేందుకు మంత్రులు ఎవరూ ముందుకు రావడం లేదు. ప్రభుత్వానికి అండగా ఓ ఇద్దరు ముగ్గరు మంత్రులు తప్ప మిగతా వాళ్లంతా సైలెంట్‌గానే వుంటున్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో కూడా మంత్రులు ఏం పాత్ర పోషిస్తున్నారో కూడా అర్ధం కావడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాలుకు బలపం కట్టుకొని ప్రతి ఎన్నికకు తిరుగుతున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కూడా సిఎం. రేవంత్ రెడ్డి వచ్చి ప్రచారం చేసే వరకు మంత్రులు చొరవ చూపలేదు. అంత వరకు ప్రతిపక్షానికి అనుకూలంగా వున్న వాతావరణాన్ని ఒక్కసారిగా సిఎం. రేవంత్ రెడ్డి మార్చేసి, పార్టీని గెలిపించారు. గత సర్పంచ్ ఎన్నికల్లోనూ ఇదే జరిగింది. ఎవరు ఏమనుకున్నా, సర్పంచ్ ఎన్నికల్లోకూడా సిఎం. రేవంత్ స్వయంగా ప్రచార సభలు నిర్వహించారు. మెజార్టీ సర్పంచ్‌లను గెలిపించారు. అయినా కొందరు మంత్రుల్లో మార్పు రావడం లేదన్న మాటలే వినిపిస్తున్నాయి. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ సిఎం. రేవంత్ రెడ్డి సభలు నిర్వహించాల్సి వస్తోంది. ఇంత మంది మంత్రులున్నాము..మేం చూసుకుంటామని సిఎం.కు దైర్యం చెబుతున్న వారే కరువౌతున్నారు. జగిత్యాల వంటి జిల్లాలో జరిగుతున్న పార్టీ వ్యతిరేక కార్యక్రమాలపై ఏ ఒక్క మంత్రి మాట్లాడడం లేదు. ఏ ఎమ్మెల్యే స్పందించం లేదు. పదేళ్ల తర్వాత పార్టీని అదికారంలోకి తీసుకురావడానికి సిఎం. రేవంత్ రెడ్డి పడిన శ్రమను అధిష్టానం గుర్తించి ఆయనను సిఎం చేసింది. ఆ మాత్రం కృతజ్ఞత కూడా చాలా మందిలో కనిపించడం లేదు. ఇప్పుడు మంత్రులైన వారిలో, ఎమ్మెల్యేలైన వారిలో సిఎం. రేవంత్‌రెడ్డి చరిస్మా వల్ల గెలిచిన వారే ఎక్కువగా వున్నారు. అయినా వారిలో విశ్వాసం లేకుండాపోతోంది. ఇప్పటికీ ప్రభుత్వంలో లుకలుకలుండాలని కోరుకుంటున్నవారు కూడా వున్నారు. ఓ వైపు ఎన్నికల ప్రచారం సాగుతున్న తరుణంలో కాంగ్రెస్‌ను ఓడించినా సరే, తమకు వచ్చే ఇబ్బందులు లేవని ఎవరైనా అంటారా? అలా అన్నారంటే అర్ధమేమిటో ప్రజలకు తెలియదా? సిఎం. రేవంత్‌కు అర్ధం కాకుండా వుంటుందా? ఏది ఏమైనా సరే సిఎం. రేవంత్ రెడ్డి మాత్రమే పార్టీకి రక్షకుడు. అనే నిజాన్ని ఇప్పటికీ, ఎప్పటికీ కాంగ్రెస్ నాయకులు నమ్మితేనే పార్టీకి భవిష్యత్తు!!




# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025

ఆదివారం 8-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 267 రూ॥ 6.00







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888


# ఎన్నికల ప్రచారంలో దూషణల పర్వం

## గాడి తప్పుతున్న తెలంగాణ రాజకీయాలు



- గతంలో ఇంతటి దుస్థితి లేదు
- ముఖ్యమంత్రి హోదాలో సంయమనం కోల్పోతున్న రేవంత్
- వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చేలా విమర్శలు
- కాంగ్రెస్ పాలనతో కేసీఆర్ మోడల్‌ను బేరీజు వేసుకుంటున్న ఓటర్లు
- విమర్శల్లో సంయమనం పాటిస్తున్న బీజేపీ నేతలు



- పాలమూరునుంచి ఎన్నికల నగారా మోగించిన బీజేపీ
- బడ్జెట్‌లో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు కేంద్రం మొండి చేయి
- మూసీ పునరుద్ధరణకూ కేటాయించని నిధులు
- ఈ ఎన్నికల్లో బీజేపీపై పడనున్న ప్రతికూల ప్రభావం

డెస్క్, నేటిధాత్రి:
తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు ఒకపక్క జోరుగా ప్రచారం కొనసాగుతుండగానే తాజా స మాచారం వరకు 14 వార్డులకు ఎన్నికలు ఏకగ్రీవం కావడం గమనార్హం. వీటిల్లో అత్యధికం కాంగ్రెస్ ఖాతాలోకే వెళ్లడం విశేషం. అంటే కాంగ్రెస్ 12, బీఆర్‌ఎస్ 2 స్థానాలను గెలుచుకున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సూర్యాపేటలో ఈ ఏకగ్రీవాలు అత్యధికంగా రావ డం గమనార్హం. కాగా ఓటింగ్‌కు మరో ఐదు రోజుల సమయం మాత్రమే వుండగా ప్రధానంగా పోటీలో వున్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ నా యకులు ఎన్నికలు జరుగనున్న పట్టణ మున్సిప ల్ ప్రాంతాల్లో తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. విమర్శలు, ప్రతి విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత దూషణలు, పరస్పర ప్రతిష్ట హననానికి తమ ప్రచారాన్ని ఉపయోగించుకోవడం ఈ సారి ఎన్నికల్లో చోటు చేసుకున్న రాష్ట్రంలో దిగజారు తున్న రాజకీయ పరిణామాలకు ఉ దాహరణ. తెలంగాణ తెచ్చిన ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ ను జాతిపిత అని బీఆర్‌ఎస్ పేర్కొంటుండగా, ప్రొఫెసర్ జయశంకర్ సారు జాతి పిత అవుతాడని, పార్టీ కుప్ప కూలిపోయినా తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ తెలంగాణ తల్లి అవుతుందంటూ కేసీఆర్‌ను తీవ్ర పదజాలంతో రేవంత్ దూషించడంతో, ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. అంతేకాదు పదేళ్ల పదవీకాలంలో భార్యా, భర్తలు మాట్లాడుకు నే ఫోన్ సంభాషణను కూడా ట్యాపింగ్‌చేసిన చరిత్ర కేసీఆర్‌ది అంటూ ఆరోపణల దాడితో విరుచుకుపడ్డారు. కేసీఆర్, హరీష్‌రావులనుముసుగేసి విచారణకు తీసుకెళ్లాల్సింది కానీ, పోలీసులు మంచివారంటూ పేర్కొన్నారు. అంతేకాదు కాళేశ్వరం నీటిపారుదల ప్రాజెక్టును కూడా ఒక కుంభకోణంగా పేర్కొంటూ బీఆర్‌ఎస్‌పై రేవంత్ ఊపిరిసలపని రీతిలో ఆరోపణలు చేస్తున్నారు. హరీష్‌రావు, కేటీఆర్‌లు అసలు తెలంగాణఉద్యమంలో రేవంత్ ఎక్కడ పాల్గన్నాడంటూ ఎదురు దాడికి దిగుతున్నారు. ఇక కేటీఆర్ అయితేదివాలా తీసిన కేఎల్‌ఎస్‌ఆర్ కంపెనీకి కోట్లకొద్దీ ప్రజాధనాన్ని మళ్లించారంటూ ఆరోపించారు. ఇది రేవంత్ బినామీ కంపెనీ అని దీనికి రూ. 6వేల కోట్లు అక్రమంగా కాంట్రాక్టులు కట్టబెట్టారని ఆరోపించారు. కేసీఆర్ వస్తేనే ఇటువంటి అవకతవకలను సరిదిద్ది పాలనను గాట్లో పెడతారన్నారు. అంతేకాదు కాంగ్రెస్ ఆరు హామీలను అమలు చేయలేదన్నది కూడా బీఆర్ నాయకులు ప్రధానంగా ప్రజల్లోకి తీసుకెళు తున్నారు. నిజం చెప్పాలంటే కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ల మధ్య ఎన్నికల పోరాటం రేవంత్ వర్సెస్ కేటీఆర్& హరీష్ అన్న రీతిలో కొనసాగుతోంది. ఇదిలావుండగా ఇటీవల కేసీఆర్‌ను సిట్ విచారించడం కేవలం రాజకీయ ప్రతీకారంగా బీఆర్‌ఎస్ ప్రచారం చేస్తు న్నది. రేవంత్ తన పాలనా వైఫల్యాలనుంచి దృష్టి మరల్చడానికే ఇటువంటి చర్యలకు పూనుకుంటున్నాడని ఆరోపిస్తూ, ఇదే అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు బీఆర్‌ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారు.

ఇక బీజేపీ తరపున రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కేంద్ర మంత్రులు బండిసంజయ్, కిషన్‌రెడ్డిలు ప్రచారం నిర్వహిస్తున్నారు. కమలనాధులు తమ ప్రచార కార్యక్రమాన్ని పాలమూరు నుంచి ప్రారంభించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను మహబూబ్‌నగర్‌కు రప్పించి 'విజయ సంకల్ప సమ్మేళనం'పేరుతో సమావేశాన్ని నిర్వహించింది. ప్రస్తుతం దక్షిణ తెలంగాణపై జాతీయ, రాష్ట్ర నాయకత్వం దృష్టి పెట్టాయి. అయితే ఈ ప్రాంతంలోని ఎనిమిదిమంది బీజేపీ ఎంపీలకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్షగా మారాయని చెప్పవచ్చు. ఇక బీజేపీలో ఫైర్ బ్రాండ్‌గా పేరుపడిన బండి సంజయ్ వాడిగా విమర్శలు సంధిస్తున్నప్పటికీ పార్టీనాయకులు విమర్శల విషయంలో సంయమనం కోల్పోకపోవడం గమనించవచ్చు. బీజేపీ జాతీయ అధ్యక్షులు మహబూబ్‌నగర్‌లో మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డుల పట్ల ప్రభుత్వాల ఉదాసీన వైఖరిని, చంగిచర్లలో దేవాలయం ధ్వంసం వంటి అంశాలను ప్రస్తావించారు. హిందూదేవాలయాలపై దాడులను సహించబోమని కూడా ఆయన బీజేపీ సంప్రదాయ ధోరణిలో తన ప్రసంగాన్ని ముగించారు. ఆయన మాట్లాడిన అంశాలుమున్సిపల్ ఎన్నికలను ప్రభావితం చేసేవిలా లేవనే చెప్పాలి. అయితే రాష్ట్ర అధ్యక్షులు రామచం ద్రరావు మాత్రం గత పన్నెండేళ్ల కాలంలో పట్టణ సంస్థలకు రూ. 8600 కోట్ల రుణ సంక్షోభం ఏర్పడటానికి ప్రధాన కారణం బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ల దౌర్భాగ్య పాలనే కారణమని విమర్శించారు. ఆయన ప్రధానంగా బుజ్జగింపు రాజకీయాలు, పెరుగుతున్న నేరాలు, మౌలిక వసతుల లేమి వంటి అంశాలను ప్రధానంగా ముందుకు తీసుకొస్తున్నారు.

విచిత్రమేమంటే ఈ మూడు పార్టీల్లో ప్రతి పార్టీ మిగిలిన రెండు పార్టీల మధ్య రహస్య ఒప్పందంవున్నదని ఆరోపించడం విచిత్ర రాజకీయ పరిణామం. అసలు ఎవరికి ఎవరితో సంబంధమున్న దో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. బీఆర్‌ఎస్–బీజేపీలది ఫెవికాల్ బంధమని, అవినీతి పరులైన బీఆర్‌ఎస్ నాయకులను బీజేపీ రక్షించడానికి ఇదే కారణమన్నది కాంగ్రెస్ ఆరోపణ. అయితే అధికార కాంగ్రెస్ తమ ఎమ్మెల్యేల రాజకీయ కిడ్నాప్‌లను ఎత్తి చూపే క్రమంలో రేవంత్‌కు, బీజేపీ రహస్య మద్దతిస్తున్నదని బీఆర్‌ఎస్ ఆరోపిస్తోంది. ఇక బీఆర్‌ఎస్–కాంగ్రెస్‌లు పైకి విమర్శించుకున్నా అంతర్గతంగా కలిసే పనిచేస్తున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. కాగా బీజేపీ–జనసేనతో కలిసి మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేస్తున్నది. గత పంచాయతీ ఎన్నికల్లో జనసేన తన ఉనికి ని చాటిన నేపథ్యంలో, ఏపీ ఉప–ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొన్ని పట్టణ ప్రాంతాల్లో ఈనెల 7–8 తేదీల్లో ప్రచారం నిర్వహించనున్నారు. ఇక చంద్రబాబు విషయానికి వస్తే రాష్ట్రంలో తెలు గుదేశాన్ని పునరుద్ధరించాలన్న ఉద్దేశంతో ఉన్నట్టు కనిపిస్తోంది. మెంబర్‌షిప్ డ్రైవ్‌ను ప్రారంభించి, వచ్చే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీజేపీ–జనసేనలతో కలిసి పార్టీ అభ్యర్థులను ఎన్నికల్లో నిలబె ట్టే అవకాశముందన్న ఊహాగానాలు జోరుగా సాగుతున్నాయి.

ఇక ముఖ్యమంత్రి రేవంత్ ప్రచార శైలిని పరిశీలిస్తే, కేసీఆర్ తనను అరెస్ట్ చేయించిన కోపం ఇంకా చాల్లారలేదనుకోవాల్సి వస్తోంది. కేసీఆర్‌పై దూషణ పర్వంలో అనుచిత భాషా ప్రయోగం అలవోకగా వస్తుండటం, ప్రతిగా కేటీఆర్–హరీష్‌లు అదేస్థాయిలో స్పందిస్తుండటాన్ని గమనిస్తే గతంతో పోలిస్తే తెలంగాణ రాజకీయాల్లో "సభ్యత" గాడి తప్పుతున్నదని స్పష్టమవుతోంది. ఒకరకంగా కాంగ్రెస్ మంత్రులు కూడా ప్రచారంలో పాల్గంటున్నప్పటికీ, రేవంత్ ఆధిపత్యం ప్రస్ఫు టంగా కనిపిస్తోంది. ఇప్పుడు కాంగ్రెస్ అంటే రేవంత్ అనేరీతిలో తెలంగాణ కాంగ్రెస్ తయా రైంది. ఇదిలావుండగా ఎన్నికల క్షేత్రంలో పోటీపడుతున్న మూడు పార్టీలు రెబెల్స్ బెడదను ఎదు ర్కొంటున్నాయి. వీరు తమ మాతృపార్టీల గెలుపు అవకాశాలను ఎంతమేర దెబ్బకొడతారన్నది ఫలితాలు వస్తే కానీ తేలదు. ఒక వేళ ఎన్నికల్లో రెబెల్ అభ్యర్థి గెలిస్తే, అతగాడినే అధికార అభ్యర్థిగా చెప్పి పార్టీలు నెంబర్ కౌంట్‌ను పెంచుకొని ఆత్మసంతృప్తి పొందాల్సి రావచ్చు. అంతకు తప్పమార్గాంతరం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో ప్రధాన సమస్య ఏంటంటే, అధికార పార్టీ లేదా ఒక ప్రాంతంలో బలంగా వున్న ప్రత్యర్థపార్టీలు, అక్కడ బరిలో నిలిచిన ప్రత్యర్థులను బెది రించి పోటీనుంచి తప్పించడం లేదా గెలిచిన ఇతర పార్టీ అభ్యర్థిని బలవంతంగా తమ పార్టీ వారిగా ప్రకటించడం జరిగే అవకాశాలు చాలానే వున్నాయి.

పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో దాదాపు 60శాతం స్థానాల్లోనే గెలిచిన నేపథ్యంలో, రేవంత్ ఇ ప్పుడు 90% సీట్ల లక్ష్యాన్ని పార్టీ నాయకులకు, మంత్రులకు నిర్దేశించారు. బీసీ రిజర్వేషన్ బిల్లు పై జరిగిన రగడ తెలిసిందే. విచిత్రమేమంటే మూడు పార్టీలు విమర్శలకు తావులేకుండా 50%కు పైగా టిక్కెట్లను బీసీ అభ్యర్థులకే ఇవ్వడం గమనార్హం. నిజానికి ఇది కాంగ్రెస్ చెబుతున్న 42% రిజర్వేషన్ కంటే అధికం! ఈనెల 11న రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు 7 కార్పొరేషన్లలోని మొత్తం 2996 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. కాగా ఈ మున్సిపల్ ఎన్నికలను రాబోయే 2028 అసెంబ్లీ ఎన్నికలకు ప్రీఫైనల్‌గా పరిగణిస్తున్నారు. నామినే షన్లకు ముందు కాంగ్రెస్ నిర్వహించిన అంతర్గత సర్వేలో పార్టీకి ఎదురుగాలి వీస్తున్నట్టు స్పష్టమైంది. ముఖ్యంగా మహాలక్ష్మి, రైతుభరోసా పథకాల అమలుతీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకంగా వుంది. నామినేషన్ దశలో పార్టీ తీవ్రస్థాయిలో తిరుగుబాట్లు, చోటుచేసుకోవడంతోపా, అసంతృప్తులు వెల్లడయ్యాయి. దీన్ని దృష్టిలో పెట్టుకునే మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతు భరోసా వేస్తామని హామీ ఇస్తుండగా, ఎన్నికల్లో ఓడిపోతే రైతుభరోసా పడదని బీఆర్‌ఎస్ ప్రచారం చేస్తున్నది. రేవంత్‌కు చిత్తశుద్ధి వుంటే ఇప్పటికే రైతుభరోసా వేసివుండేవారంటోంది. ఇక బీఆర్‌ఎస్ విషయానికి వస్తే పంచాయతీ ఎన్నికల్లో 40శాతం స్థానాలను గెలుచుకున్న ఊపులో, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో మరింత స్పష్టమైన రీతిలో పార్టీకి విజయం సాధించాలన్న లక్ష్యంతో కేటీఆర్, హరీష్ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే చాలా మంది ఓటర్లు బీఆర్‌ఎస్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను, ప్రస్తుత కాంగ్రెస్ అమలు చేస్తున్న వాటితో బేరీజు వేసుకోవడం వర్తమాన పరిణామం. అంటే "కేసీఆర్ అభివృద్ధి నమూనా"తో "కాంగ్రెస్ వైఫల్యాలను" వారి సరిచూసు కుంటున్న వైనం దాదాపు అన్ని మున్సిపాలిటీల ఓటర్లలో కనిపిస్తోంది.

ఇక బీజేపీ ప్రధానంగా "మోదీ ఫ్యాక్టర్"ను ఆధారం చేసుకొని పట్టణ ప్రాంతాల్లో ప్రచారం కొనసాగిస్తోంది. కనీసం ఐదు మున్సిపల్ కార్పొరేషన్లు, 50శాతంకు పైగా మున్సిపాలిటీల్లో కాషాయజెండాను ఎగురవేయాలన్నది రాష్ట్ర బీజేపీ నాయకత్వం లక్ష్యం! ఇందులో బాగంగానే పాలమూరుసభల్లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు రేవంత్‌వి బుజ్జగింపు రాజకీయాలంటూ విమర్శించడం ద్వారాపార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. విచిత్రమేమంటే, కొన్ని ప్రాంతాల్లో బీఆర్‌ఎస్–బీజేపీలు ఒక అవగాహనకు వచ్చాయన్న ఆరోపణలున్నప్పటికీ ఇరు పార్టీలు వీటిని నిర్ద్వంద్వంగా ఖండించడం గమనార్హం. కేంద్ర బడ్జెట్‌లో హైదరాబాద్ మెట్రో రెండో దశకు, మూసీ పునరుద్ధరణకుఅవసరమైన నిధుల ను బడ్జెట్‌లో కేటాయించకపోవడంపై పట్టణ ప్రజానీకంలో అసంతృప్తి వ్యక్తమవుతుండటం బీజేపీకి ప్రతికూలాంశంగా మారింది. దీని ప్రభావం రాబోయే జీహెచ్‌ఎంసీ ఎ న్నికల్లో పడే అవకాశముంది.



నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

ఆదివారం 8-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 267 రూ॥ 6.00



**న్యాయవాదులకు ఆహ్వానం**

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్
9908658888, 9989138678, 6281849354


# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

- మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే
- అభివృద్ధి చేస్తున్నాం..ఇంకా చేసి చూపిస్తాం
- వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది
- దళితుడిని సీఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు
- బిజెపి, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
- వికారబాద్ జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ పిలుపు



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన–ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ–ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది అని సీఎం హామీ ఇచ్చారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కల్లకుంట్ల కిషన్ రావు గుర్తు పెట్టుకోండి తెలంగాణలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐదేండ్ల కోసం ఎన్నికైనం.. మరో ఐదేళ్లు పదవిలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు పవర్‌లో ఉన్న బీఆర్ఎస్.. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు మన సమస్యలని పట్టించుకోలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని.. అభివృద్ధి పనులకు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో పెళ్లాంమొగుళ్ల మాటలు కుడా విన్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక పనులు, తప్పులు చేస్తే నోటీసులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. దళితులను సీఎం చేస్తానన్న మీ చరిత్రను నేనేలా తూడ్చుతానని.. కేసీఆర్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొఖం చెల్లకే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.



# దేశ సాంకేతిక రంగంలో మలుపురాయి



- ఆనాడు హైటెక్ సిటీతో టెక్నాలజీ రంగంలో పెనుమార్పులు
- ఇప్పుడు ప్రపంచానికి దిక్సూచిగా అమరావతి క్వాంటమ్
- శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ
- 50 ఎకరాల్లో కార్యాలయాలకు శంకుస్థాపన

అమరావతి, నేటిధాత్రి:
ఏపీ రాజధాని అమరావతి.. ప్రపంచస్థాయి క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా రూపుదిద్దుకునే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చరిత్రాత్మక ముందడుగు వేశారు. శనివారం తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి పునాదిరాయి పడింది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' ప్రాజెక్ట్ రాష్ట్రానికి, దేశానికి మైలురాయిగా నిలవనుంది. భారతదేశంలోనే మొదటి 133

12లో

## క్వాంటమ్ కంప్యూటింగ్‌కు కేంద్ర సహకారం

### టెక్నాలజీ అభివృద్ధిలో కీలకం కానుందన్న కేంద్రమంత్రి

అమరావతి, నేటిధాత్రి:
నేషనల్ క్వాంటమ్ మిషన్‌ను కేంద్రం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సీఎం చంద్రబాబుతో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో జితేంద్రసింగ్ మాట్లాడారు. ఈ పునాది రాయి.. దేశ క్వాంటమ్ మిషన్‌కు మూలం కానుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీ త్వరగా అందిపుచ్చుకుంటోంది. డీప్ సీ మిషన్‌కు త్వరగా అనుమతులు ఇచ్చాం. 2024 తర్వాత ప్రతి చోటా క్వాంటమ్ టెక్నాలజీ పదమే వినిపిస్తోంది. క్వాంటమ్ కంప్యూటింగ్ ద్వారా వైద్యరంగంలో పెను మార్పులు వస్తాయి. క్వాంటమ్ మిషన్ అన్ని రంగాల్లో కీలకం కానుంది. అందుకే నేషనల్ క్వాంటమ్ మిషన్‌కు రూ.6వేల కోట్లు కేటాయించాం అని కేంద్రమంత్రి వివరించారు. ఆవిష్కరణ సమయంలో అన్నీ చిన్నగానే కనిపిస్తాయి. కొన్నాళ్ల తర్వాత తెలుస్తుంది ఆ ఆవిష్కరణల విలువ ఏమిటో అని అన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్.. కమ్యూనికేషన్‌లోనూ కీలక మార్పులు తేనుందని కేంద్రమంత్రి తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధికి కృషి

- కేరళ తరహాలో హౌజ్ బోట్ల నిర్మాణం
- పర్యాటక రంగానికి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యం
- నంది అవార్డులపై త్వరలోనే నిర్ణయం
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

రాజమండ్రి, నేటిధాత్రి:
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచన మేరకు రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధి చేస్తున్నాం.. సినిమా టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాజమండ్రిలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన కీలక

12లో

## సైబర్ నేరాలపై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం



హైదరాబాద్, నేటిధాత్రి:
సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 5 వరకు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తులో భాగంగా మొత్తం 9 సైబర్ క్రైమ్ కేసులను విజయవంతంగా ఛేదించి, దేశంలోని పలు రాష్ట్రాల్లో

12లో

## కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు..
# పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్

### బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ ఫైర్



బాన్సువాడ / కామారెడ్డి జిల్లా:
కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అంటూ బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్, స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేటీఆర్ కాంగ్రెస్ మోసాలను ప్రజల ముందు ఉంచారు.

**భారీ బైక్ ర్యాలీ–కార్నర్ మీటింగ్‌లో గర్జన**

ముందుగా కొయ్యగుట్టలో అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించారు.

**కాంగ్రెస్ 420 హామీలు – ఒక్కటి కూడా అమలు కాలేదు**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని, వాటిలో ఒక్క హామీ అయినా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు.
తులం బంగారం లేదు, స్కూటీలు లేవు, ఆరు గ్యారెంటీలు లేవు, రైతుబంధు లేదు, రైతు భరోసా లేదని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని, నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వచ్చిందా అని ప్రశ్నించారు.

**ఫ్రీ బస్సు పేరుతో మహిళల మోసం**

ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అసలు కాంగ్రెస్ మనిషి కాదని, మోదీ––రేవంత్ ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని హెచ్చరించారు.

**రేవంత్ ఎప్పటికీ బీజేపీ మనిషే**

రేవంత్ రెడ్డి ఏనాటికీ కాంగ్రెస్ మనిషి కాలేడని, ఆయన మొదటి నుంచీ బీజేపీ మనిషేనని కేటీఆర్ అన్నారు. రేవంత్ కప్పుకున్న ముసుగు తొలగించి లోపల ఉన్న బీజేపీ నాయకుడిని చూడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మైనారిటీలు, మత రాజకీయాలను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ దీనిని గమనించాలని సూచించారు.

**అధికారంలో ఉన్నాం అంటే ఓటు వేయాలా?**

అధికారంలో ఉన్నాం కాబట్టి ఓటు వేయాలన్న కాంగ్రెస్ వాదన అర్థరహితమని అన్నారు. గత రెండేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు. మరో రెండేళ్ల తర్వాత మళ్లీ బీఆరెస్ ప్రభుత్వమే వస్తుందని, అప్పుడే పట్టణాల అభివృద్ధి జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

**హామీలు అమలైతేనే కాంగ్రెస్‌కు ఓటు**

రూ.4000 పెన్షన్, మహిళలకు రూ.2500, రైతు భరోసా, విద్యా భరోసా, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం పొందిన వాళ్లే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని, మిగిలిన వాళ్లు వ్యతిరేకంగా ఓటు వేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**పోచారం బండ కట్టుకుని బాయిలో దుంకాలె**

కార్నర్ మీటింగ్‌లో పోచారం శ్రీనివాస్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బాన్సువాడ ప్రజలు గెలిపించిన పోచారం ఏం చేశాడని ప్రశ్నించారు. ఒక ఆంబోతు, రెండు దున్నపోతులంటూ రేవంత్ రెడ్డి తిట్టిన ఆడియోలను ప్రజలకు వినిపించారు. అయినా అలాంటి వ్యక్తి దగ్గరకు వెళ్లడం సిగ్గుచేటని మండిపడ్డారు. పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్లాడో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**కేసీఆర్ హయాంలోనే స్వర్ణయుగం**

కేసీఆర్ పాలనలో తెలంగాణలో స్వర్ణయుగం నడిచిందని కేటీఆర్ అన్నారు. బాన్సువాడను మున్సిపాలిటీ చేసింది బీఆరెస్సే నని గుర్తుచేశారు. 10 ఏళ్లలో నియోజకవర్గంలో రూ.10 వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు అన్నీ కేసీఆర్ ఇచ్చినవేనని చెప్పారు. కాంగ్రెస్‌లోకి వెళ్లాక పోచారం ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు.

**గులాబీ జెండానే ప్రజల ఆశ**

బాన్సువాడ ప్రజలు గులాబీ జెండా ఎగరాలని కోరుకుంటున్నారని, దొంగ రాజకీయాలకు సద్దులు కట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆరెస్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధే మా అజెండా

### కాంగ్రెస్ రెండున్నరేళ్లలో అభివృద్ధి శూన్యం

- ఆధిపత్యం కావాలా? అభివృద్ధి కావాలా? తూప్రాన్ ప్రజలు ఆలోచించాలి – మాజీ మంత్రి హరీష్ రావు
- పదేళ్లలో తూప్రాన్ రూపురేఖలు మార్చింది కేసీఆర్.. నేడు గుంతల రోడ్లకు డాంబర్ వేసే దిక్కులేదు.
- 200 ఉన్న ఇంటి పన్నును 1000 చేసి పేదోడి నడ్డి విరిచారు.
- ఆసుపత్రి ఉంది కానీ డాక్టర్లు లేరు.. తూప్రాన్ రోగులను గాలికి వదిలేశారు.
- నాడు నీళ్ల కోసం బిందెల యుద్ధం.. నేడు ఇంటింటికి నల్లా ఇచ్చిన కేసీఆర్.
- పువ్వు గుర్తుకు ఓటేసినా.. మోరీలో పారేసినా ఒక్కటే.
- రేవంత్ రెడ్డి బూతుల ముఖ్యమంత్రి.. అతను ఒక బూతు పిత..



సిద్దిపేట, నేటిధాత్రి:
తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లాపూర్ చౌరస్తా నుంచి తూప్రాన్ బస్టాండ్ వరకు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్

12లో

## హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో
# భారీ అగ్నిప్రమాదం

- దట్టంగా అలముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి
- మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు




హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, రెండు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసే ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. పోలీసులు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ, ఎవరినీ ల్యాబ్ లోపలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.
కాగా.. ఉదయం 10:00 గంటల ప్రాంతంలో మొదటి ఫ్లోర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ఫ్లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో పలు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ మంటల్లో ఫోన్ ట్యాపింగ్‌కు కేసుకు సంబంధించిన హార్డ్ డిస్కులూ కాలిపోయినట్లు సమాచారం.

# ఆశీర్వదించండి సేవచేసుకుంటాను



**మేడ్చల్, నేటిధాత్రి:** అలియాబాద్ 9వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా కారు గుర్తుకు ఓటు వేసి తూము యమున శ్యామ్ ను గెలిపించాలని కోరారు. అలియాబాద్ మునిసిపల్ పరిధిలోని 9వ వార్డులో బిఆర్ఎస్అభ్యర్థి తూము యమున తో కలిసి బిఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి మునిసిపల్ అభివృద్ధి కి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్దే ప్రధాన ధ్యేయం



## 17వ వార్డు అభ్యర్థి శనిగరపు రజిని నవీన్

**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని 17వ వార్డులో బిఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం నెలకొంది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శనిగరపు రజిని నవీన్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ విస్తృత ప్రచారం నిర్వహించడంతో ఓటర్ల నుంచి మంచి స్పందన లభిస్తోంది. శనివారం 17వ వార్డులో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రజిని నవీన్,కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, వార్డు ప్రజలంతా తనకు పూర్తి మద్దతు అందిస్తున్నారని తెలిపారు. వార్డు అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని, 17వ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. వార్డులో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉండటంతో పార్టీకి పూర్తి మద్దతు,సహాయ సహకారాలు లభిస్తున్నాయని అన్నారు.

# వార్డు అభివృద్దే ప్రధాన ధ్యేయం



## 17వ వార్డు అభ్యర్థి శనిగరపు రజిని నవీన్

**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని 17వ వార్డులో బిఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం నెలకొంది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శనిగరపు రజిని నవీన్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ విస్తృత ప్రచారం నిర్వహించడంతో ఓటర్ల నుంచి మంచి స్పందన లభిస్తోంది. శనివారం 17వ వార్డులో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రజిని నవీన్,కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, వార్డు ప్రజలంతా తనకు పూర్తి మద్దతు అందిస్తున్నారని తెలిపారు. వార్డు అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని, 17వ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. వార్డులో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉండటంతో పార్టీకి పూర్తి మద్దతు,సహాయ సహకారాలు లభిస్తున్నాయని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో 17వ వార్డులో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# 3వ ధమ్మ యాత్ర విజయవంతం చేయండి



**జహీరాబాద్, నేటిధాత్రి:** బుద్ధుని శాంతి, కరుణ, సమానత్వ సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహిస్తున్న 3వ ధమ్మ యాత్రను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ యాత్ర కల్బుర్గి నుంచి నాగార్జున సాగర్ వరకు కొనసాగనుంది. ఈ నెల 11వ తేదీన సారనాథ్ బుద్ధ విహార్, బూచనెల్లి గ్రామానికి చేరుకుని, ఆ రాత్రి అక్కడే బస చేసి, మరుసటి రోజు హుగ్గెల్లీ గ్రామంలోని ఎక్కెల్లి టౌన్షిప్లో బస చేయనుంది. బహుజనులు, మేధావులు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని బుద్ధుని శాంతి సందేశాన్ని సమాజమంతా వ్యాప్తి చేయాలని, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం, మానవతా విలువలను ప్రజల్లో నాటే ప్రయత్నంగా ఈ యాత్రను భావించాలని నిర్వాహకులు కోరారు

# ఆకట్టుకున్న 'దేవార్చన' భరత నాట్య నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** పలువురు భరత నాట్య కళాకారుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ప్రముఖ భరత నాట్య గురువు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయెన్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నారాయణి నాట్యాలయ మినీ ఆడిటోరియంలో నిర్వహించిన దేవార్చన భరత నాట్య ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. నృత్యకారులు ఊర్విజ, సోమవిధిగ్న, ఓహన, అవ్యా, హర్షిత, రుచితలు గణేశ కౌతం, జతీశ్వరం, శబ్దం, పద వర్ణం, గంగా కీర్తనం, శివ కీర్తనం, దేవి కీర్తనం, క్షత్రియ పదం, తిల్లాన, మంగళం అంశాలను భరత నాట్య నృత్య రూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

# మా ఇంటిని టీటీడీ విశ్రాంత ఉద్యోగి కబ్జా చేశాడు


## టిటిడి ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలి




**తిరుపతి, నేటిధాత్రి:** తిరుమల వైకుంఠం 1 నిర్మించడానికి గాను 1972 ప్రాంతంలో పూటకూళ్ళమెట్ట, సాదూరు మఠం ప్రాంతంలో ఉన్న తమను ఆర్ బి సెంటర్ ఏర్పాటుచేసి టిటిడి 14/156 ఇంటిని కె. సుబ్బరత్నమ్మకు కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ ఇచ్చిందని, తాము తాళం వేసిన సదరు ఇంటిలో టీటీడీ విశ్రాంత ఉద్యోగులు అయిన నాగభూషణం అలియాస్ టోకి, జయమ్మ, ఆమె కుమార్తె విజయలక్ష్మి దౌర్జన్యంగా తాళాలు పగలగొట్టి కబ్జా చేశారని బాధితులు సుధీర్, శ్రీధర్ వాపోయారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాగభూషణం భార్య విజయలక్ష్మి సుబ్బరత్నమ్మ తన తల్లి అంటూ ప్రచారం చేసుకుంటోందని, వాస్తవానికి సుబ్బరత్నమ్మకు సంతానం లేదన్నారు. హక్కుదారులయిన మాపై బెదిరింపు ధోరణితో వ్యవహరించడమే కాకుండా ఇటీవల టీటీడీ చేపట్టిన సర్వేలో తమను హక్కుదారులుగా రికార్డుల్లో చూపాలంటూ టీటీడీ సిబ్బందిని కూడా ప్రలోభ పెట్టడానికి ప్రయత్నం చేశారని తెలిపారు. టిటిడి రెవిన్యూ, సర్వే విభాగం వారు నిష్పక్షపాతంగా వ్యవహరించి 14/156 ఇంటికి సుబ్బరత్నమ్మ మరణానంతరం లీగల్ హైర్ లుగా తమను గుర్తించి తమ వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి మా పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. 13 సంవత్సరాలుగా దౌర్జన్యంగా తమకు చెందిన ఇంటిలో ఉంటూ, మా వస్తువులను అన్నింటినీ ఇంటి బయట ఉంచి ఉపయోగానికి పనికిరాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సుబ్బరత్నమ్మ యోగక్షేమాలను చివరి అంకం వరకు చూసిన తమపై వీలునామా రాసి మరణించిందని తెలిపారు. దౌర్జన్యంగా ఇంటిలో తిష్టవేసిన టిటిడి విశ్రాంత ఉద్యోగులు నాగభూషణం, జయమ్మ, ఆమె కుమార్తె విజయలక్ష్మిలపై టిటిడి ఉన్నతాధికారులు తగిన విచారణలు జరిపి చర్యలు తీసుకుంటూ, లీగల్ హైర్ లు అయిన తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా బాధితులు విజ్ఞప్తి చేశారు...

# షార్ట్ సర్క్యూట్తో రైజింగ్ సన్ స్కూల్ వ్యాను దగ్ధం.

## 20 నుంచి 30 మంది విద్యార్థులకు తప్పిన ప్రమాదం.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూ పాలపల్లి జిల్లా లోని చిట్యాల మండలంలోని జూకల్ గ్రామశివారు కెనాల్ దగ్గర చల్లగరిగ గ్రామంలోని రైసింగ్ సన్ స్కూల్ వ్యాన్ శనివారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్తో దగ్ధమైంది, విద్యార్థులను ఇంటికి పంపించే క్రమంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం దీని గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది, ఏది ఏమైనా పిల్లలకు ప్రమాదం జరగకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు, స్కూల్ వ్యాను పరిమితికి మించి పిల్లల్ని ఎక్కిస్తున్నారని వాహనం కండిషన్ బాగాలేదని దాదాపు 25 మంది పిల్లలు ఉన్నట్లు సమాచారం, డ్రైవర్ చాకచక్యంతో పిల్లల్ని దింపడంతో ప్రమాదం నుండి తప్పినట్టు తెలుస్తోంది, ఈ సంఘటనను చూసినవారు స్కూల్ యాజమాన్యంపై తీవ్ర అగ్రహంతో ఉన్నారు పిల్లలకి ఏమైనా జరుగుతే పరిస్థితి ఎలా ఉండేదని వాహనాన్ని ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని ప్రభుత్వ అధికారులు దీనిపై స్పందించి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని చర్చించుకున్నట్లు సమాచారం.

# అవినీతి రహిత పాలన అందించడమే బిజెపి లక్ష్యం




▶▶ మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలి...

▶▶ ఎన్నికల ఇంచార్జ్ కుసుమ సతీష్ బాబు

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీ సత్తా చాటాలని కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలోశనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో 18 వేల ఓట్లకు 16 వార్డులుగా చేయడం జరిగిందని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పేదలకు ఇండ్లు ,ఉచిత గ్యాస్ కలెక్షన్లు ,మరుగుదొడ్లు, రహదారులు, త్రాగునీరు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నామని ప్రతి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందించాలని బిజెపి ప్రభుత్వ లక్ష్యమని దశాబ్దల పాలనలో గత బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరగలేదని ఎద్దేవా చేశారు. కుల మతాలకు చిచ్చుపెట్టేది కాంగ్రెస్ ప్రభుత్వమని బిజెపి ప్రభుత్వం కాదని అందుకు నిదర్శనమే నేడు నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీలో మైనార్టీలకు వార్డు కౌన్సిలర్ అభ్యర్థులుగా టికెట్లు ఇవ్వడం జరిగిందని, బిజెపి పార్టీ ముస్లింలకు వ్యతిరేకం కాదు తీవ్రవాదులకు మాత్రమే వ్యతిరేకమని పేర్కొన్నారు. బిజెపి పార్టీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రతి వార్డులో సక్రమ సేవలు అందించాలని, అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యమని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా విశేష సేవలను అందించడం జరుగుతుందని గత పాలనలో బిఆర్ఎస్ పార్టీ నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పోదిల నర్సింహా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ లాల్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్, లీగల్ సెల్ అధ్యక్షులు తుంపిల్ల శ్రీనివాస్, టౌన్ కన్వీనర్ బోగోజు నాగేశ్వర చారి, జోనల్ ఇంచార్జి లెంకలపల్లి శ్రీనివాస్, ఓలం శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, బొద్దుల సతీష్ ,వేముల సతీష్ రెడ్డి ,బోనగిరి ఉపేందర్, నెల్లికుదురు మండల అధ్యక్షులు చందు రాజకుమార్, ఇనుగుర్తి మండల అధ్యక్షులు గుగులోత్ సురేందర్ , జాటోతు సురేష్, సింగంశెట్టి మధు ,మల్యాల రాములు, జీవన్, బాలచందర్, వాంకుడోత్ నరేష్ నాయక్ ,బిజెపి పార్టీ అభ్యర్థులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా



## గ్రామ సభలో సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ లు అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు సమస్యలను సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ ల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలో సైడ్ డ్రైనేజ్ నిర్మాణాలు, వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చర్యలు చేపట్టడం, సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటుతో పాటు గ్రామ శివారులో నూతన బస్టాండ్ సమీపంలో అక్రమంగా ఏర్పడ్డ డబ్బాల తొలగింపులాంటి వాటికి గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్,కలెక్టర్‌హాకుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్,కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార,పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్ వెబ్ సైట్ ప్రారంభించడం జరిగిందని,2026-28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా యాజమాన్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని,అట్టి జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి https://ipr.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.

# అన్నప్రాసన .. అక్షరాభ్యాసం కార్యక్రమాల్లో పాల్గొన్న "సర్పంచ్ జోరుక సదన్న".




**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామంలోని 4 అంగన్వాడి కేంద్రాలలో అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసం వేడుకల్లో పాల్గొని వారిని ఆశీర్వదించడం జరిగింది. అలాగే అంగన్వాడి పిల్లలకు పౌష్టిక ఆహారమైన గుడ్లు, బాలామృతం మొదలైనవి అందజేశారు "జోరుక సదన్న" గారు మొగుళ్ళపల్లి మాజీ జెడ్పీటిసి - ప్రస్తుత పర్లపల్లి గ్రామ సర్పంచ్. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ "దిండిగాల సత్యనారాయణ" గారు, పంచాయతీ కార్యదర్శి గారు, వార్డు సభ్యులు, అంగన్వాడి చిన్నారులు, తల్లిదండ్రులు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, పర్లపల్లి గ్రామ ప్రజలు, వారితోపాటు గుండారపు రాజు, రమేష్ రేళ్ళ, ఇతరులు పాల్గొనడం జరిగింది.



# క్యాన్సర్ నివారణకు కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది

▶▶ క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం శిక్షణ పొందిన సిబ్బందిని జిల్లాల వారీగా నియమించింది... ▶▶ క్యాన్సర్ వ్యాధి నివారణకు భారత ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు.. వాటి వివరాలను కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.. ▶▶ తక్షణం స్పందించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ.. ▶▶ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చిన యూనియన్ మినిస్టర్ ప్రతాప రావు జాదవ్..



**చిత్తూరు, నేటిధాత్రి:** క్యాన్సర్ నివారణకు కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం ఆంధ్రప్రదేశ్లో శిక్షణ పొందిన సిబ్బందిని జిల్లాల వారీగా నియమించిందని చెప్పారు. క్యాన్సర్ వ్యాధి నివారణకు భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల క్యాన్సర్ కేసులను త్వరితగతిన గుర్తించేందుకు వీలవుతుందని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఆంధ్రప్రదేశ్ లో క్యాన్సర్ స్క్రీనింగ్, మౌలిక సదుపాయాలకు సంబంధించి, భారత ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల, వాటి వివరాలను కోరారు. ఇందులో ముఖ్యంగా దేశంలో సాధారణ క్యాన్సర్ల కోసం అర్హత కలిగిన జనాభాను స్క్రీనింగ్ చేయడం కోసం భారత ప్రభుత్వం చేస్తున్న ఖర్చులను అంచనా వేసిందా..? ప్రస్తుతం క్యాన్సర్ స్క్రీనింగ్‌ను నిర్వహించడానికి సన్నద్ధమైన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (గతంలో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లు) సంఖ్య ఎంత..?ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రాలు, జిల్లా-వారీగా ఈ కేంద్రాలలో అవసరమైన పరికరాలు, శిక్షణ పొందిన వ్యక్తుల లభ్యత సంఖ్య ఎంత?.., సేవలు అందని జిల్లాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం సిబ్బంది, వైద్య మౌలిక సదుపాయాల శిక్షణను పెంచేందుకు ప్రభుత్వం ప్రతిపాదిస్తుందా ?..ఎన్ సి డి,(అసంక్రమిత వ్యాధులు) ట్రాకర్‌లో 'స్క్రీన్డ్', 'ఎవాల్యుయేటెడ్', 'డయాగ్నోస్డ్', 'ఫాలో-అప్', 'ట్రీటెడ్' వంటి పదాలకు ఉపయోగించే కార్యాచరణ నిర్వచనాలేంటి..సూచనలు , రిఫరల్స్ , పోస్ట్-డయాగ్నోసిస్ మేనేజ్మెంట్ ప్రక్రియతో పాటు సౌకర్యాలు, జిల్లాల్లో క్యాన్సర్ కేసులు ట్రాక్ చేయబడుతున్నాయి? అన్న అంశాలకు సంబంధించిన ప్రశ్నలకు సంధించి, వివరాలను కోరినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ శనివారం వెల్లడించారు. ఇందుకు భారత ప్రభుత్వ ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సానుకూలంగా స్పందించినట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా సంబంధిత శాఖ సహాయ మంత్రి ప్రతాపరావ్ జాదవ్ లిఖిత పూర్వకంగా తమకు సమాధానం ఇచ్చినట్లు తెలియజేశారు. నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్ పి ఎన్ సి డి)నివారణ, నియంత్రణ కోసం జాతీయ కార్యక్రమం మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, స్క్రీనింగ్, ప్రారంభ రోగ నిర్ధారణ, రిఫరల్స్, చికిత్స , చీజణ నివారణ కోసం అవగాహనను బలోపేతం చేయడంపై దృష్టి సారించి, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలు కార్యక్రమ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన జనాభాను స్క్రీనింగ్ చేయడానికి ఆర్థిక , సాంకేతిక సహాయాన్ని అందిస్తాయన్నారు. జనాభా కవరేజీ, భౌగోళిక పరిస్థితులు, సౌకర్యాల లభ్యత, మానవశక్తి విస్తరణ , ఆమోదించబడిన ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్‌లను బట్టి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో స్క్రీనింగ్ ఖర్చు మారుతూ ఉంటుందన్నారు. మెడికల్ ఆఫీసర్ గుర్తించిన అనుమానిత కేసులన్నింటిని ఒక అంకితమైన ఆన్‌లైన్ అప్లికేషన్ ద్వారా మెడికల్ కాలేజీలలో స్థాపించబడిన ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ (పి ఓ యూ)కు సూచించబడతాయనీ,. రోగ నిర్ధారణ, ఫాలో-అప్ , చికిత్స స్థితితో సహా రోగి పి ఓ యూ) కు చేరుకున్నప్పటి అనుమానిత కేసులన్నింటిని ట్రాక్ చేస్తారని, క్యాన్సర్ వ్యాధిని నిర్ధారించి, వ్యాధి గ్రస్థులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తారని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు.

# సీసీ కెమెరాలను ప్రారంభించిన డి. ఎస్. పి



**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యాల్కల్ మండలం చాల్కి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో 12 సీసీ కెమెరాలను జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్ శనివారం ప్రారంభించారు. భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ఈ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సీసీ కెమెరాలు నేరాలను నియంత్రించడంలో, ప్రజల భద్రతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సర్కిల్ సీఐ హన్మంతు కూడా పాల్గొన్నారు.

# అజ్మీర మాంగ్య తండాలో ఉచిత న్యాయ సహాయంపై అవగాహన



నెక్కొండ, నేటిధాత్రి: నెక్కొండ మండలం అజ్మీర మాంగ్య నాయక్ తండా గ్రామ పంచాయతీ భవనంలో ప్రజలకు చట్టపరమైన సహాయం అందించేందుకు జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ అధికారి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి వి.బి. నిర్మలా గీతాంబ ప్రారంభించారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసే క్రమంలో, నెక్కొండ మండలానికి చివర గ్రామమైన అజ్మీర మాంగ్య తండాను ఎంపిక చేయడం విశేషం. న్యాయ సహాయం కోసం న్యాయవాదులకు ఫీజులు చెల్లించలేని నిరుపేదలకు ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేసే సౌకర్యం ఉందని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎం.సాయికుమార్, గ్రామ సర్పంచ్ మాలోతు వెంకట్ అధ్యక్షతన డిప్యూటీ తహసీల్దార్ పల్లకొండ రవి, ఎస్సై మహేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, పీఎల్వీ రాములు, జీపీఓ రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ సుమన్, వార్డు సభ్యులు, కారోబార్ దేవేందర్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనకై భూమి పూజ కార్యక్రమం



కథలాపూర్, నేటిధాత్రి: శ్రీ గుంటి పెరమండ్ల స్వామి దేవాలయ ప్రాంగణంలో 12 ఫీట్ల పెద్ద హనుమాన్ విగ్రహం నిర్మించడం కోసం ఈరోజు శ్రీ పల్లికొండ ఉషన్న -రాధ దంపతుల కుమారుడు శ్రీ పల్లికొండ సురేష్ -వర్షిత వారి కుమార్తెలు ద్రితిక రిషిక మరియు పల్లికొండ సాయినాథ్ -మోనిక కల్లెడ రాజేష్ శిరీష లు (గ్రామ పెద్దమనుషులు (గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకవర్గం సమక్షంలో స్వామివారి ఆశీర్వాదం తీసుకుని ఆరు ఫీట్ల గద్దెను నిర్మించడం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. వారికి వారి పిల్లలకు శ్రీ గుంటి పెరమండ్ల స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గ్రామ ప్రజలందరి తరపున కోరుకుంటున్నాను.

# జిల్లా స్థాయికి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థి.



చిట్యాల, నేటిధాత్రి: చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో ఇటీవల జరిగిన సీఎం కప్ ఆటల పోటీలలో భాగంగా ఖోఖో విభాగంలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైన 8వ క్లాస్ అబ్బాయి భార్గవ తేజ ను పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సీల్డ్ బహుకరణ చేసి అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం. ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్, నేటిధాత్రి: జహీరాబాద్ టౌన్ ఫిబ్రవరి 08: జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీ 14వ వార్డు హరిజన వార్డు అభ్యర్థి గౌని రాజ్ కుమార్ మద్దతుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి ప్రచారంలో పాల్గొని హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈప్రచార కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ. నాగిరెడ్డి,సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,కాశీనాథ్,రవి,పవన్,ముజాఫర్ మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపులో నిబంధనలు తప్పనిసరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్‌కర్నూల్, నేటిధాత్రి: మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి,నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు ఈ నెల 13న,కలెక్టరేట్‌లో కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహణ,రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది పాల్గొనడం, బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై అవగాహన,మాస్టర్ ట్రైనర్ గోపాల్ నాయక్ శిక్షణ, సందేహాల నివృత్తి,వార్డు వారీగా ఓట్ల లెక్కింపు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు,కౌంటింగ్ రోజు ఉదయం 6 గంటలకల్లా సిబ్బంది కేంద్రాలకు చేరుకోవాలి,పార్టీ గుర్తుల ప్రకారం బాక్సుల ఏర్పాటు తప్పనిసరి,ప్రతి 25 ఓట్లను ఒక కట్టగా తయారు చేయాలి,చెల్లిన ఓట్లను మాత్రమే సంబంధిత అభ్యర్థి బాక్సుల్లో వేయాలి, ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభం,అనంతరం వార్డు వారీగా బ్యాలెట్ బాక్సులు ఓపెన్ చేయాలి,రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓట్ల లెక్కింపు,చెల్లని ఓట్ల నిర్ణయ బాధ్యత రిటర్నింగ్ అధికారులదే,ఓట్ల లెక్కింపు మొత్తం నిబంధనల మేరకు పారదర్శకంగా సాగాలి,శిక్షణలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ పాల్గొనడం జరిగిందిలి

# తంటం నర్సింహా ను గెలిపించాలి



మేడ్చల్, నేటిధాత్రి: కారు గుర్తుకు ఓటువేసి 8 వ వార్డు అభ్యర్థి తంటం నర్సింహా ను గెలిపించాలని మాజీ జడ్పీటీసీ అనిత లాలయ్య కోరారు. మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా అలియాబాద్ లో 8వ వార్డు బిఆర్ఎస్ తరపున ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ బిఆర్ఎస్అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రచార జోరు..

## జహీరాబాద్ ఇంటింటి ప్రచారంతో ప్రజల్లోకి ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్, నేతిధాత్రి: మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, అభివృద్ధి లోపాలపై ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని 22, 23,33,34,35,36,37 వార్డుల బిఆర్ఎస్ అభ్యర్థులు , పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు.



చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగంధర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణియగు తల్లి రమాబాయి 128వ జయంతిలి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య లు మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సతీమణి గా ఉండి కష్టసుఖాలను చూసుకుంటూ వారికి కొండంత అండగా నిలిచిన గొప్ప త్యాగమూర్తి అన్నారు. ఆ మహనీయుడు పై చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు చదివినపుడు కుటుంబ బాధ్యతలను తన బాధ్యతగా ముందుండి నడిపించిన ఆదర్శ మహిళ అని ఆమె ఓర్పు త్యాగం మరియు విధేయత కలిగిన మహానీయురాలని ఆమె కూలి పని చేసుకుంటూ ఒక్క పూట పస్తులు ఉండి డబ్బులను పై చదువుల నిమిత్తం అంబేద్కర్ కి పంపించిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల మాజీ అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్ మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు 12వ వార్డు సభ్యులు మొగిలి అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత గురుకుంట్ల కిరణ్ మైదం మహేష్ పాల్గొన్నారు,

# రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ఫోరం పర్ అంగనవాడి యూనియన్.



పలమనేరు, నేటిధాత్రి: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిని అంగన్వాడీ వర్కర్లకు మెయిన్ అంగన్వాడీ వర్కర్లతో సమానంగా వేతనాలు అందించినందుకు కూటమి ప్రభుత్వానికి ఫోరంపర్ అంగన్వాడి టీచర్స్ , హెల్పర్స్ యూనియన్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అందులో భాగంగా శనివారం పలమనేర్ పట్టణంలోని కార్యాలయంలో అంగన్వాడి వర్కర్ నాగరత్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సరస్వతి మాట్లాడుతూ ఎన్నికలకు మునుపు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి నాయకులు అధికారంలో కి వస్తే మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా ప్రమోట్ చేస్తామని అప్పట్లో ఇచ్చిన మాటను అధికారం చేపట్టిన వెంటనే ఇచ్చిన మాటను నెరవేర్చుకున్నారని కొనియాడారు. మినీ వర్కర్లు ఎన్నో ఏళ్ల నుండి పెట్టుకున్న ఆశలు ఓటమి ప్రభుత్వ హయాంలో నెరవేరడం అందరికీ ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న ఉచిత గ్యాస్ ను అంగన్వాడి కేంద్రాలకు కూడా అందించాలని కోరారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు డి ఎ, ముంజూరు చేసినట్లు అంగన్వాడి వర్కర్లకు హెల్పర్లు కూడా మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం చిలకమ్మా, గంద్రాజు పల్లి సరస్వతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు గతంలో పంపిణీ చేస్తున్న బియ్యాలను రద్దుచేసి నాణ్యమైన బియ్యాలను అందించాలని, అంగన్వాడి కేంద్రాలకు ఇప్పటివరకు పక్కా భవనాలు లేని వాటికి స్థలంతో పాటు భవనం నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల, భారతి ,రేణుక, దేవి సుగుణ ,పార్వతి ,మంగమ్మ ,కుమారి ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



జహీరాబాద్, నేటిధాత్రి: జహీరాబాద్ పట్టణంలోని 17 వార్డ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ పట్టణంలోని 17 వార్డ్ అభ్యర్థి జాంగిర్ కు మద్దతుగా వార్డులో జరిగిన అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వార్డులో ప్రతి సమస్య తమ ఇంటి సమస్యగా భావించి పరిష్కరించే వారికి ఓటు చేతి గుర్తుకే వేసి తదిగా మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# పేదవాడి ప్రతినిధి గాలి ముద్దుకృష్ణమ నాయుడు

## టీడీపీ జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి...



చిత్తూరు, నేటిధాత్రి: మాజీ మంత్రి ముద్దుకృష్ణమ నాయుడు 8వ వర్ధంతి సందర్భంగా జిల్లా తెదేపా కార్యాలయం నందు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా తెదేపా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి,కార్యదర్శి సునీల్ చౌదరీ,చుడా చైర్మన్ హేమలత,మాజీ ఎంఎల్సీ దొరబాబు,రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్,తదితరులు.. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి మాట్లాడుతూ 33ఏళ్ళ రాజకీయ జీవితంలో ప్రజల పక్షాన నిలబడిన వ్యక్తి ముద్దుకృష్ణమ నాయుడని,1983 సం గాలేరు-నగరి ప్రాజెక్టు యొక్క పేరుని ప్రతిపాదించిన ఘనత గాలి ముద్దుకృష్ణమనాయుడు గారికి దక్కుతుందనితెలిపారు. ఏసియాలోనే అతిపెద్ద జూ పార్క్ ని ఏర్పాటు చేసి జాతికి అంకితం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని,స్విమ్స్ ఆసుపత్రి,బర్డ్స్ ఆసుపత్రి లో ఆత్యాధునికమైన,సాంకేతికపరమైన వైద్య యంత్రాలు ఏర్పాటు చేసి పేదవారికి వైద్య సేవలు అందించారని. నీతికి నిలువెత్తు నిదర్శనమని తెలిపారు.. ఆయన బాటలోనే తెదేపా నాయకులు,కార్యకర్తలు



నడుచుకోవాలని కోరారు,ఈ రోజు ఆయన మన మధ్య లో లేకపోవడం బాదాకరమని షణ్ముగం రెడ్డి పేర్కొన్నారు. మాజీ ఏం. ఎల్. సి దొరబాబు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో సుపరిచితులు 1982 సం రామారావు పార్టీ పెట్టినప్పుడు రామారావు పిలుపు మేరకు 1983 సం తెదేపా గుర్తు పై పోటీ చేసి గెలిచిన ముద్దుకృష్ణమ నాయుడు రాష్ట్ర మంత్రిగా కూడా పలుమార్లు చేశారని,అవినీతి అంటే తెలియని నాయకుడు కల్మషం లేని నాయకుడు ముద్దుకృష్ణమ నాయుడని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని జిల్లా ప్రజలందరూ స్మరించుకోవాలని తెలిపారు... ప్రదాన కార్యదర్శి సునీల్ కుమార్ చౌదరి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కి అదేవిధంగా ప్రజలకు ఎన్నో సేవలు అందించారని ఆయన మన నుండి దూరమై 8 సంవత్సరాలైన ఆయన సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆయన్ను స్మరించుకుంటున్నారు అని తెలియజేశారు చూడా ఛైర్మెన్ కటారి హేమలత మాట్లాడుతూ గాలిముదుకృష్ణమ నాయుడు జిల్లాలో అభివృద్ధి లో కీలకపాత్రవహించరని అదేవిధంగా మా కుటంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ మా అత్త,మామయ్యలను రాజకీయంగా ప్రోత్సహించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట అధికారప్రతినిధి సురేంద్రకుమార్, జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్,జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మెషాక్, చిత్తూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు లీలావతి, మహిళా నాయకులు నాగలక్ష్మి వరలక్ష్మి,లీలావతి ,సబిత,రేవతి,రేఖ,అమ్ములు,జ్యోతి నాయకులు రవి,జ్యోతి,వినోద్,పుత్తూరు టీఎస్సీఎఫ్ అధ్యక్షులు నవీన్,యువరాజ్ మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# రామారావు పేట గ్రామపంచాయతీ సందర్శన



డివిజనల్ పంచాయతీ అధికారి ధర్మారాణి

జైపూర్, నేటిధాత్రి: జైపూర్ మండలం రామారావు పేట గ్రామ పంచాయతీని యాప్ ఇన్ఫెక్షన్ లో భాగంగా డివిజనల్ పంచాయతీ అధికారి ధర్మారాణి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి,ఎక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఇంటింటి తిరిగి చెత్త సేకరించే సమయంలో గ్రామ పంచాయతీ ట్రాక్టరుకు గన్ని సంచులను అమర్చి తడి చెత్త,పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని,కంపోస్టు షెడ్ నందు వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని సూచించారు. ఇంటి పన్ను వసూలను వేగవంతం చేసి తొందరగా 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. అన్ని రకాల రిజిష్టర్లు మెయింటెన్ చేయాలని,వాటిని అప్డేట్ చేసి ఉంచాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న ట్రేడ్ లైసెన్స్ వెంటనే రెన్యువల్ చేయించాలని మరొకసారి సూచించారు. అన్ని గ్రామ పంచాయతీలలో పెండింగ్ లో ఉన్న ఫైనాన్షియల్,నాన్ ఫైనాన్సియల్ ఆడిట్ పేరాలను డ్రాప్ చేయించుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతీ రోజు ఉదయం విధులకు హాజరై 9:00 లోపు పిఎస్ యాప్ నందు అటెండెన్స్,డిఎస్ఆర్ నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి త్వరగా పూర్తిచేయాలి అని లబ్ధిదారులకు సూచించారు. డ్రింకింగ్ వాటర్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ ,సర్పంచ్ పులి రాజశేఖర్, ఉప సర్పంచ్ నమాల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి డి. రజిత గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ముఖ్య సమావేశం



ములుగు, నేటిధాత్రి: ములుగు జిల్లాలో ములుగు మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, ఈ రోజు ములుగు పట్టణంలోని రాయల్ ప్లాజా లాడ్జ్ లోభారతీయ జనతా పార్టీ (దీజీపా) ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ సిరికొండ బలరాం గారి ఆధ్వర్యంలో ముఖ్యమైన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి మాజీ మేయర్, డా. టి. రాజేశ్వరరావు గారు -- ములుగు మున్సిపాలిటీ ఎన్నికల ఇన్‌చార్జ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేపు అనగా తేదీ: 08-02-2026 (ఆదివారం) సాయంత్రం 4:00 గంటలకు ములుగు హైవే రోడ్‌లో నిర్వహించనున్న భారీ ఎన్నికల ప్రచార సభకు సంబంధించిన ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. ఈ సభకు తెలంగాణ రాష్ట్ర స్టార్ క్యాంపెయినర్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి డా. టి. రాజేశ్వరరావు గారు మాట్లాడుతూ, రేపు ములుగు మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ములుగు పట్టణానికి రానున్న ఈటల రాజేందర్ గారి సభను ఘనంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ములుగు మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరేయాలనే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలో బీజేపీకి అనుకూల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోందని, మొత్తం 20 వార్డులలో పూర్తి స్థాయిలో అభ్యర్థులను బరిలో దింపి, గత వారం రోజులుగా బీజేపీ అభ్యర్థులు ప్రజల మధ్య విస్తృత ప్రచారం నిర్వహిస్తూ అధికార కాంగ్రెస్ పార్టీకి ముచ్చెమటలు పట్టే విధంగా దూసుకుపోతున్నారని తెలిపారు. ఈటల రాజేందర్ గారు బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహించే ఈ ప్రచార సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తప్పుడు గ్యారెంటీలు పూర్తిగా విఫలమయ్యాయని, ప్రజలను మోసం చేసే రాజకీయాలకు, వారసత్వ రాజకీయాలకు ములుగు ప్రజలు ఇకపై అవకాశం ఇవ్వబోరని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాలం చెల్లిన పార్టీలుగా మారాయని, వాటిపై ప్రజలు పూర్తిగా నమ్మకం కోల్పోయారని నాయకులు అన్నారు. గత 11 ఏళ్లుగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, వికసిత్ భారత్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి వర్గానికి మేలు చేస్తున్నాయని తెలిపారు. ములుగు మున్సిపాలిటీని కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతో స్మార్ట్ సిటీ తరహా అభివృద్ధి చేయాలంటే భారతీయ జనతా పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ శ్రీ కె. నరేష్, కో-ఇన్‌చార్జ్ శ్రీ సతీష్ శర్మ రత్నం, భుక్యా రాజునాయక్, గుగులోత్ స్వరూప, భాస్కర్ రెడ్డి, రవింద్రాచారి, రమేష్, వెంకట్, కృష్ణాకర్ రావు, శోభన్, తేజరాజు, లవణ్, అలాగే ములుగు మున్సిపాలిటీకి చెందిన అన్ని వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, వార్డు ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు రేపటి ఈటల రాజేందర్ గారి సభను ఘనంగా విజయవంతం చేయాలని,ములుగు మున్సిపాలిటీపై కమలం జెండా ఎగరేయాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కారు జోరు



▸▸రెండో వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి కమలాపురం గీతాంజలి

**చేర్యాల, నేటిధాత్రి:** చేర్యాల మున్సిపల్ పరిధిలో ఈరోజు రెండవ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి కమలాపురం గీతాంజలి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన బిఆర్ఎస్ గెలిపించాలని కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు రెండవ వార్డు ఇంటింటికి వెళ్లి నన్ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వారి సమస్యలు, తెలుసుకుని వాటి అమలుకు కచ్చితంగా కృషి చేస్తానని అభ్యర్థి ప్రజలకు మాట ఇచ్చారు., ఇక ముందు కూడా ఏ సమస్య వచ్చినా దగ్గర ఉండి పరిష్కరిస్తామని ప్రజలందరికీ మనస్ఫూర్తిగా వేడుకుంటున్నారు.. మీ అందరి సహకారంతో చేరాలలోనే అగ్రగామిగా మన వార్డును దిద్దుతానని మాట ఇచ్చారు ఈ కార్యక్రమంలో పచ్చిమడ్ల సిద్ధిరాములు బొడిగె శీను ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి

▸▸మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మున్సిపాలిటీకి పంపండి భూపాలపల్లి ని అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలోనే జిల్లాగా ఏర్పడి నేడు అభివృద్ధి చెందడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు భూపాలపల్లి మున్సిపాలిటీ సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి దినదినంగా అభివృద్ధి చెందింది గత కెసిఆర్ ప్రభుత్వంలో జయశంకర్ జిల్లాగా ఏర్పడి నేడు జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీస్ ఎస్పీ ఆఫీస్ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగింది ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసిన కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచండి భూపాలపల్లి మున్సిపాలిటీ పై బిఆర్ఎస్ జెండాను ఈసారి హ్యాట్రిక్ ఎగురవేయాలి కావున మున్సిపాలిటీ ప్రజలు అందరూ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించండి మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు భూపాలపల్లి ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుంది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జనార్ధన్ 22వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బుర్ర రమాదేవి సదానందం 20వ వార్డు అభ్యర్థి నాగవత్ ప్రభాకర్ 21 వ వార్డు అభ్యర్థి స్వాతి కిరణ్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# సిఎం కప్ స్పోర్ట్స్ మీట్‌లో విజేతలు టి జి టి డబ్ల్యు ఆర్ జె సి సింగరేణి విద్యార్థులు.



**కారేపల్లి, నేటిధాత్రి:**వైరానియోజకవర్గ స్థాయిలో జరిగిన సిఎం కప్ స్పోర్ట్స్ మీట్‌లో టిజిటిడబ్ల్యుఆర్ జూనియర్ కాలెజీ బి.గాందిపురం సింగరేణి మండలంకి చెందిన ఎనిమిది మంది విద్యార్థులు ఖో ఖో పోటీలలో మొదటి స్థానాన్ని సాధించడం ద్వారా తమ సంస్థకు కీర్తిని తెచ్చారు. ఈ పోటీలలో వైరా నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కళాశాలలు మరియు పాఠశాలల నుండి విద్యార్థులు పోటిలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అద్భుతమైన జట్టుకృషి క్రమశిక్షణ మరియు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ టిజిటిడబ్ల్యుఆర్ జూనియర్ కాలెజీ గాందిపురం సింగరేణి మండల విద్యార్థులు తమ ప్రత్యర్థులను అధిగమించి రెండు ఈవెంట్‌లలోనూ ఛాంపియన్‌లుగా నిలిచారు. ఈ విజయం విద్యావేత్తలతో పాటు క్రీడలను ప్రోత్సహించడంలో సంస్థ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. టిజిటిడబ్ల్యుఆర్జెసి సింగరేణి ప్రిన్సిపాల్ జీ.హరిక్రిష్ణ పిఈటి.బి మోతిలాల్ పిడి.రామమ్మ విద్యార్థుల అత్యుత్తమ విజయానికి అభినందిస్తు వారి అంకితభావం కృషిని ప్రశంసించారు. విద్యార్థుల తల్లి దండ్రులు తోటి విద్యార్థులు వారి విజయం పట్ల అబినందనలు తెలియ జేశారు.గెలిచిన జట్లు సిఎం కప్ పోటీల తదుపరి దశలో పాల్గొని క్రీడా నైపుణ్య స్ఫూర్తిని ముందుకు తీసుకువెళతాయని భావిస్తున్నారు. ఖో ఖో విభాగంలో ఐదుగురు విద్యార్థులు డి .గిపిచంద్ పి.ప్రమోద్ పి.సంతోష్ ఎం.సృజన్ గౌతమ్ జిల్లా మీట్ కి అర్హత సాధించారు అత్లెటిక్ విభాగంలో పి. సంతోష్ రెండొవస్తానం సాధించారని తెలిపారు.

# ఎబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు గైడ్స్ పంపిణీ.



**చిట్యాల, నేటిధాత్రి:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి మాత రామ బాయ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు హనుమకొండలోని లావణ్య హాస్పిటల్ డాక్టర్ ఏకు నవీన్ సహకారంతో అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆల్ ఇన్ వన్ గైడ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏబిఎస్ఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్ సభాధ్యక్షత వహిస్తూ, అంబేద్కర్, పూలె, మహనీయుల ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తూ ఎబి ఎస్ ఎఫ్ అనేక విద్యార్థి ఉద్యమాలు చేస్తూ విద్య సమస్య పైన పోరాడుతు ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తామన్నారు ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలన్నారు. విద్యార్థులు బాగా చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్లు పంపిణీ చేసిన డాక్టర్ ఏకు నవీన్ ను అదేవిధంగా ఏబిఎస్ఎఫ్ నాయకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ మిట్టపల్లి మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్ పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ శ్రీరామ్ రఘుపతి ఉపాధ్యాయులు బుర్ర సదయ్య విద్యార్థి యువ నాయకులు వాసాల రాకేష్ వంశీకృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామాబాయి అంబేద్కర్128వ జయంతి



▸▸అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్

**గణపురం, నేటిధాత్రి:** గణపురంమండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ 128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది అంబేద్కర్ సతీమణిగా వారి వెంట ఉండి కష్టనష్టాలను ఓర్చుకొని వారికి అండగా నిలిచిన గొప్ప త్యాగ మూర్తి వారు పై చదువుల కోసం విదేశాలకు వెళ్ళినప్పుడు కుటుంబ బాధ్యతను తన బాధ్యత గల నడిపించిన ఆదర్శ మహిళ త్యాగం ఓర్పు విధేయతకు వారు ఉదాహరణ రమాబాయి అంబేద్కర్ వారికి జయంతి సందర్భంగా వారి ఫోటోకు దండ వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్కసంపత్ ఇంజపెల్లి రవికుమార్ మోరే రాజు మరుపట్ల రాములు సామర్ల సంపత్ ఎన్నిండ్ల శ్రీకాంత్ కుమ్మరి రవి మరియు మండల నాయకులు పాల్గొన్నారు

## కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయండి



▸▸బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కన్నం యుగదీశ్వర్ గెలిపించండి

▸▸ఎన్నికల ఇన్చార్జి చల్ల నారాయణరెడ్డి

**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపాలిటీ పరిధిలోని 4వార్డ్ లో గెలిచేది బీజేపీ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కన్నం యుగదీశ్వరి అని ఎన్నికల మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి చల్ల నారాయణరెడ్డి అన్నారు మున్సిపాలిటీ సాధారణ ఎన్నికల్లో భాగంగా భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 4వార్డ్ బిజెపి పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి కన్నం యుగదీశ్వర్ యుగేందర్ గెలుపుకై చల్ల నారాయణరెడ్డి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగో వార్డ్ ప్రజలు నన్ను ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపించి భూపాలపల్లి మున్సిపాలిటీ పంపియండి కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తాను నాలుగో వార్డు పక్కకు వారం సంతను తీసుకువస్తాను ప్రతి వార్డుకు ఒక బోరు వేసి నీటి సౌకర్యం కల్పిస్తాను కాలనీ సమస్యలను అన్నిటిని పరిష్కరిస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే




▸▸ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5, 6 వార్డులు క్రిష్ణకాలనీ, యాదవ కాలనీ లల్లో సీపీఐ సీపీఐ(యం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గంగసరం శ్రీనివాస్, ఉడుత సరోజన – రాయమల్లు ల గెలుపు కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు, వార్డుల ఎన్నికల ఇంచార్జీ లతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీ లల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి కౌన్సిలర్గా మున్సిపాలిటీకి పంపియండి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాము అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే రేవూరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం



**పరకాల, నేటిధాత్రి:** మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం శనివారం శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలో ఉన్నపార్టీకి ఓటు వేయాలని కోరారు. మున్సిపాలిటీ అన్ని వార్డులను,పట్టణాన్ని ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఓట్ల కోసం వచ్చే పార్టీలను,నాయకులను నమ్మవద్దని,అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఇప్పటికే పట్టణంలో అభివృద్ధి తదితర పనులను చేపట్టామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని,పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# కాంగ్రెస్ కు కర్రుకాల్చి వాత పెట్టండి



▸▸ఎమ్మెల్సీ,తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదన చారి

▸▸రాష్ట్రంలో అసమర్ధత పాలన కొనసాగుతుంది ▸▸పరకాలలో గెలిచేది మనమే

▸▸ఏ వార్డులోనైనా బిఆర్ఎస్ కే ఆదరణ ▸▸మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

▸▸కేటీఆర్ పర్యటన విజయవంతం చేయాలి

**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్లో శనివారం చల్లా ధర్మ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ,తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదన చారి మాట్లాడుతూమున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం మీ ఇంటి ముందుకు వచ్చే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కర్రు కాల్చి వాత పెట్టాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అమలకు వీలుగాని హామీలను ఇచ్చి గద్దెనెక్కారని అధికారంలోకి వచ్చిన రెండున్నర ఇళ్లలో పరకాలలో ఏ ఒక్క సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర పగ్గాలను చేపట్టిన సీఎం కేసీఆర్ చొరవతో అప్పటి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టణ రూపరేఖలను మార్చారని ప్రస్తుతం ఉన్న అభివృద్ధి ధర్మారెడ్డి చేసిందే తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. అభివృద్ధికి కొలమానంగా స్థానిక శాసనసభ్యుడు పనితీరు ఉంటుందని గత ప్రభుత్వంలో మంజూరు చేసిన పనుల శిలాఫలకాలను మారిస్తే కాదని సూచించారు. కాంగ్రెస్ ఇప్పటికైనా ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అసమర్ధ పాలన కొనసాగుతుందని ఇది ప్రభుత్వానికి తెలవాలంటే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించి ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ధర్మా రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిని మించిన మోసగాడు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అని అన్నారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి పరకాలకు ఒక్క రూపాయి ఇచ్చిండా ఇక్కడి ఎమ్మెల్యే పరకాలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ వార్డుకు వెళ్లిన బిఆర్ఎస్ నే ఆదరిస్తామని ప్రజలే చెబుతున్నారని,కెసిఆర్ అందించిన ఫలాలే నేటికీ ప్రజల ఇళ్లలో ఉన్నాయని,కాంగ్రెస్ పరిపాలన అంటేనే చేతకానిదని ప్రజలకు అర్థమైందని,ఇప్పుడు వారే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.



▸▸9న కేటీఆర్ రాకను విజయవంతం చేయాలి.... ఈ నెల 9న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పరకాలకు రానున్నారని బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తారని ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ శ్రేణులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# 6వ వార్డ్ సమస్యల పరిష్కారానికి కృషి

▸▸సిపిఐ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మద్దెల శంకరయ్య



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మునిసిపాలిటీ అభివృద్ధికి, ఆరవ వార్డ్ లోని సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, ఒక్క అవకాశం ఇచ్చి కౌన్సిలర్ గా గెలిపించాలని బిఆర్ఎస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థి మద్దెల శంకరయ్య భగత్ సింగ్ నగర్ ఎన్నికల ప్రచారంలో అన్నారు. రెండు పార్టీలు కలిసి మునిసిపాలిటీలో పోటీ చేస్తున్నాయని మునిసిపాలిటీ అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని వాడ వాడల, గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాలనీలలోని రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో ఆరవ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చంద్రమౌళి, సిపిఐ, బీఆర్ఎస్ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గెలిపిస్తే ప్రతి ఇంటికి అర్ధతులం బంగారం



▸▸పదవి ఆశతో కాదు ఆశయంతో వస్తున్నా ఆశీర్వదించండి

▸▸గెలిస్తే ప్రతి ఇంటికి అర్ధతులం బంగారం హామీ

▸▸మృతిచెందిన కుటుంబాలకు 20వేలు ఆర్థిక సహాయం

▸▸16వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి కనకమామిడి నవనీత

▸▸హామీల వర్షం

**చేవెళ్ల, నేటిధాత్రి:** ఎన్నికల్లో గెలవగానే ప్రతి ఇంటికి 5 మాసాల(అర్ధతులం )బంగారం ఇస్తానని చేవెళ్ల మున్సిపల్ 16వ వార్డు బిఆరెస్ కౌన్సిలర్ అభ్యర్థి కనకమామిడి నవనీత మల్లారెడ్డి ప్రచారంలో భాగంగా ఓటర్లకు హామీల వర్షం కురిపిస్తున్నారు. శనివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా16వ వార్డుపరిధిలోని భగత్ సింగ్ కాలనీలో గల్లీ గల్లీలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గెలిచిన వెంటనే ప్రతి ఇంటికి మాసాల(అర్ధతులం )బంగారం, వార్డు పరిధిలో ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే 20వేల రూపాయలు,ఆరు నెలలు నిండిన గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారానికి 10వేలు, 1నుండి 10 వరకు చదువుకున్న విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్, బ్యాగు సామాగ్రి, కాలేజ్ విద్యార్థులకు ఉచిత బస్ పాస్ తో పాటు ప్రతి పెన్షన్ దారులకు ప్రతినెల తన వంతుగా 500 రూపాయల అందజేస్తానని ప్రచారంలో హామీల వర్షం కురిపించారు. ఈ హామీలు ఒకానొక దశలో అసెంబ్లీ ఎన్నికల హామీలను తలపిస్తున్నాయి. బిఆరెస్ పాలనలో జరిగిన పట్టణ అభివృద్ధి, రియల్ ఎస్టేట్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కుదెలయ్యిందని, 2028లో వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమేనని అన్నారు. చేవెళ్ల పట్టణ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు . ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో , వార్డ్ కౌన్సిలర్ సభ్యురాలు కనకమామిడి నవనీత మల్లారెడ్డి వార్డు ప్రజలు బిఆరెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ బీజేపీ అధ్యక్షుడు విశ్వనాథ్ స్వామి రాజీనామా

## ఎమ్మెల్యే చైర్మన్ సమక్షంలో గులాబీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానం




**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు మఠం విశ్వనాథ్ స్వామి, శుక్రవారం సాయంత్రం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తాను పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ పరిణామం జహీరాబాద్ నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. విశ్వనాథ్ స్వామి రాజీనామా వెనుక గల కారణాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఆయన భవిష్యత్ కార్యాచరణపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్టీ కి రాజీనామా చేసి, బిఆర్ఎస్ పార్టీ లో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు గారి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, నాయకులు ఆర్. సుభాష్ సమక్షంలో చేరడం జరిగింది వారికి గులాబీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చైర్మన్, నాయకులు...

# ఆటో డ్రైవర్ కు ఆర్థిక సహాయం



**రామడుగు,నేటిధాత్రి:**కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన కొండ శ్రీనివాస్ జీవన ఉపాధి కొరకై లెక్కల నాగరాజ్ వాటర్ ప్లాంట్ లో ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న సమయంలో అకస్మాత్తుగా ఆటో బోర్లపడి అతను కింద పడడంతో తలకు దెబ్బ తగిలి తీవ్ర గాయాలు అవడంతో ప్రతిమ హాస్పిటల్ లో అడ్మిట్ అవడం జరిగింది. అన్ని టెస్టులు చేయగా తలలో రక్తం గడ్డకట్టడం జరిగినది, సర్జరీ చేయాలని డాక్టర్ చెప్పడంతో వారి వద్ద డబ్బులు లేక చాలా ఇబ్బంది పడుతూ హాస్పిటల్ నుండి ఇంటికి రావడం జరిగిందన్న ఈవిషయం తెలుసుకున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, ఇతర దాతల సహాయంతో సమకూర్చిన ఏడువేల ఆరువందల రూపాయలు బాధితునికి అందజేశారు. ఈకార్యక్రమంలో సంస్థ నాయకులు ఒద్దుల హనుమంత రెడ్డి, దాసరి కనుకయ్య, ముంజ శేఖర్ గౌడ్, అమరగొండ బీరయ్య, ఏపూరి పరశు రాంగౌడ్, సీపెల్లి పోచయ్య, రవి, కత్తెరపాక నర్సయ్య, దాసరి రాజు, అనిల్, తడగొండ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.


# ప్రచారంలో ముందున్న వెలగల దుర్గయ్య



**చేర్యాల,నేటిధాత్రి:**చేర్యాల మున్సిపల్ పరిధిలో ఈరోజు ఐదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలగల దుర్గయ్య ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నని ప్రజలను కోరారు ఈ సందర్భంగా వార్డులలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు, తెలుసుకుని వాటి అమలుకు కచ్చితంగా కృషి చేస్తానని అభ్యర్థి దుర్గయ్య ప్రజలకు మాట ఇచ్చారు. గెలిచిన, ఓడిన ప్రజలలోనే ఉన్నానని, రాజకీయాలలోనే ఎవరికి ఏ సమస్య వచ్చినా , నేను ముందు ఉంటానని ఇక ముందు కూడా ఏ సమస్య వచ్చినా దగ్గర ఉండి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ఎన్నికలలో ప్రజలందరూ సహకరించిన ఓడిపోయామని అన్నారు. ఈసారి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరికీ మనస్ఫూర్తిగా వేడుకుంటున్నారు.. మీ అందరి సహకారంతో చేరాలలోనే అగ్రగామిగా మన వార్డును చేర్చిదిద్దామని మాట ఇచ్చారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్ పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

## కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల్లో విస్తృత ప్రచారం చేస్తున్న మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి



**కేసముద్రం,నేటిధాత్రి:**కేసముద్రం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 8వ వార్డ్ కౌన్సిలర్ కనుకుల సుభద్ర రాంబాబు మరియు 9వ వార్డు కౌన్సిలర్ వేముల భారతి శ్రీనివాస్ రెడ్డి, గడపగడప గడప గడప ఇంటింటి విస్తృత ప్రచారంలో పాల్గొన్న మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి, ఈ సందర్భంగా యాదవ రెడ్డి వార్డుల పరిధిలోని ప్రతి ఇంటింటిని సందర్శిస్తూ ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి రాబోయే కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి చేతి గుర్తుపై ఓటు వేసి 8వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కనుకుల సుభద్ర రాంబాబు, మరియు 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వేముల భారతి, శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో ఘన విజయం అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్న వీరు త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి నెహ్రూ రెడ్డి, మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు, నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,
వేం శ్రీనివాస్ రెడ్డి, పెరుమాండ్ల జగన్ బాబు, తోట వెంకన్న, పొలపెల్లి చిన్న రెడ్డి, లేఖల సతీ రెడ్డి, గుండు లచ్చి నారాయణ, కలిపాక బాబు కొత్త శ్రీను , ఉల్లి వెంకటేశ్వర్లు, ఆరెందుల శ్రీనివాస చారి, పందుల సారయ్య,కొల్లూరు వెంకట యాదవ్, పొలపెల్లి సంజీవ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# బాలికల వసతి గృహంలో ఆహార ఫుడ్ పాయిజనింగ్

## 20 మంది బాలికలు అస్వస్థత



**బెల్లంపల్లి,నేటిదాత్రి:**బెల్లంపల్లి పట్టణంలోని సమీకృత బాలికల వసతి గృహంలో ఆహార ఫుడ్ పాయిజనింగ్ కు గురై సుమారు 20 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న వెంటనే బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆస్పత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న బాలికలను పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలికల ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి వివరంగా అడిగి తెలుసుకున్నారు. బాలికలకు అత్యుత్తమ వైద్యం అందించాలని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని వైద్య సేవలు అందించాలని వైద్యులను స్పష్టంగా ఆదేశించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యేపరిస్థితిని వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కలెక్టర్ అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మనోజ్ పాల్గొని, వసతి గృహ పరిస్థితులు, బాలికల ఆరోగ్య స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం



ఎమ్మెల్యే సమీకృత బాలికల వసతి గృహాన్ని సందర్శించి, వంటశాల, భోజన తయారీ విధానం, ఆహార నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ ఘటనకు కారణమైన అంశాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేబాలికల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదు. వసతి గృహాల్లో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి. బాధిత బాలికలకు ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు.

# కుష్టి వ్యాధి పై విద్యార్థులకు అవగాహన



**నిజాంపేట,నేటిధాత్రి:**కుష్టి వ్యాధి పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ్ల శ్రీకాంత్, ఏఎన్ఎం రేణుక ఆధ్వర్యంలో విద్యార్థులతో కుష్టి వ్యాధి పై ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలు తమ తల్లిదండ్రులకు కుష్టి వ్యాధి యొక్క లక్షణాలను తెలపాలన్నారు. దద్దుర్లు దురద వివిధ రకాల లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే హాస్పిటల్ ను సంప్రదించాలని సూచించారు. ఉపాధ్యాయులు గణేష్, దశరథ, ఆశ వర్కర్ పుష్పలతో ఉన్నారు.

# 11వ వార్డులో అభ్యర్థి గూడెల్లి సదన్‌కుమార్ విస్తృత ప్రచారం



**పరకాల,నేటిధాత్రి:**మున్సిపాలిటీలోని 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గూడెల్లి సదన్‌కుమార్ రాంనగర్ కాలనీలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటా తిరుగుతూ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. తాను గెలిస్తే వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. తాగునీరు, రహదారులు,డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 32వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవ రజిత.




**బెల్లంపల్లి,నేటిధాత్రి:**బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి మున్సిపాలిటి 32వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 32వ వార్డు కౌన్సిలర్ గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవ రజిత కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యఈ కార్యక్రమంలో అభ్యర్థి దేవ రజిత, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## 18వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పల్లె శ్రీదేవి రాజు



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**స్థానిక 18వ వార్డ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పల్లె శ్రీదేవి, రాజు లు స్పష్టం చేశారు. 18 వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించగా ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. అశోక్ నగర్ లో సింగరేణి ఖాళీ స్థలాల్లో పట్టాలు ,76 జీవో ద్వారా ఇళ్లపట్టాలు రానివారికి ఇళ్ల పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అన్ని వీధుల్లో రోడ్లు, డ్రైన్లు, సరైన మౌలిక వసతులు కల్పిస్తానని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తాను

## బయ్యన మహేందర్ జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి



**భూపాలపల్లి,నేటిధాత్రి:** 28వ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి కౌన్సిలర్ గెలిపిస్తే అభివృద్ధి చేస్తాను అని వారు అన్నారు మున్సిపాలిటీ సాధారణ ఎన్నికలలో భాగంగా 28వ వార్డు జనసేన పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి బయ్యన మహేందర్ ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 28వ వార్డులో గ్రౌండ్ దగ్గర టాయిలెట్ లేక వాకింగ్ కి వచ్చిన వారికి ఇబ్బందులు అవుతున్నాయి కావున నన్ను ఆశీర్వదించి కౌన్సిలర్గా గెలిపిస్తే టాయిలెట్లు కట్టిస్తాను అలాగే డంపింగ్ యార్డ్ తో దుర్వాసనతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు కావున గెలిచిన తర్వాత డంపింగ్ యార్డ్ ను రెండు కిలోమీటర్ల దూరం తరలించే ఏర్పాటు చేస్తాను కావున ప్రజలందరూ ఆలోచించి మీ అమూల్యమైన ఓటు గాజు గ్లాస్ గుర్తుపై వేసి గెలిపియగలరు మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# చేర్యాల మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాము


## ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోతుగంటి ప్రసాద్



**చేర్యాల,నేటిధాత్రి:** చేర్యాల మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు అభ్యర్థి పోతుగంటి ప్రసాద్ ప్రచారంలో దూసుకుపోతున్నారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలందరికీ వివరిస్తూ తాను చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించుట కొరకై మొట్టమొదటి ఉద్యమ నాయకుడు అని గుర్తు చేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ చేసిన దోపిడి వ్యవస్థను విమర్శించారు చేర్యాల ప్రాంతాన్ని ఎన్ని ఇబ్బందులు గురి చేశారు వాటన్నిటిపై పోరాటాన్ని చేశానని అన్నారు తాను గెలిస్తే ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సంక్షేమ ఫలాలను ప్రజలందరికీ అందిస్తానని మరియు చేర్యాల మున్సిపాలిటీ లో 7 వ వార్డు అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఇందిరమ్మ ఇండ్లు మరియు పేదలకు సన్న బియ్యం గృహజ్యోతి మరియు ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ ప్రజల మనసు దోచుకున్న కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ హామీలు నెరవేర్చడంలో పూర్తి విఫలం

## 9,12వార్డులలో డాక్టర్ సిరంగి సంతోష్ ప్రచారం




**పరకాల,నేటిధాత్రి:**పట్టణానికి గత పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిగా మరిచిపోయిందని బీజేపీ మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ 12వ వార్డు అభ్యర్థి ఆకుల లవణ్య శ్రీధర్ గెలుపుకై విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 9వ వార్డులో బెజ్జంకి పూర్ణ చారి గెలుపుకై హనుమకొండ మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, 59 వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జాల వసంత తో ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూపది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పరకాల అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బీజేపీ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్న పార్టీ అని పేర్కొన్న డాక్టర్ సంతోష్ కుమార్, బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే పరకాల పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఓటర్లను కోరారు. డాక్టర్ సంతోష్ కుమార్ ప్రచారానికి రావడంతో పలు కాలనీల్లో ఓటర్లు ఉత్సాహంగా స్పందించారు. “మా డాక్టర్ వచ్చాడు” అంటూ స్వాగతం పలుకుతూ, ఆయన సూచించిన అభ్యర్థులకు ఓటు వేస్తామని పలువురు హామీ ఇవ్వడం విశేషంగా మారింది. డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ చురుకైన ప్రచారంతో పరకాల మున్సిపల్ ఎన్నికల్లో కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రచారంలో బిజెపి నాయకులు మార్త బిక్షపతి, నారాయణదాసు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# పశువుల్లో గర్భకోశ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**జహీరాబాద్,నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం పరిధిలోని గుంత మార్పల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి పాడిపశులకు గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు చూడి పరీక్షలు లేక దూడలకు నట్టల నివారణ మందులు తాపడం జరిగినది దీనితోపాటు గాలికుంటు టీకాలు వేయడం జరిగినది పాడి రైతులతో మాట్లాడుతూ పాడి పశువులు రైతుకు పాలు ఇస్తూ ఉండాలి లేదా చూడితో అయి ఉండాలి అట్లయితేనే రైతుకు లాభము లేకుంటే రైతులు రాబోయే రోజులలో పాలకు చాలా డిమాండ్ ఉంటుందని ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందని రైతులకు తెలియజేసినారు డాక్టర్ కైలాస్ కెవికె శాస్త్రవేత్త రైతులతో మాట్లాడుతూ పుట్టిన లేగ దూడలకు నోట్టల నివారణ మందులు నెలకు ఒకసారి మాసాలు క్రమం తప్పకుండా తాపు కోవాలని దీనివలన 70 శాతం దూడలు మరణాలు తగ్గించవచ్చని రైతులకు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపాలమిత్ర సూపర్వైజర్ సి అర్జునయ్య మరియు ఈ రాములు ఎల్ ఎస్ సి కే కృష్ణయ్య ఓఎస్ ఎం శివకుమార్ ఓఎస్ పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మజ్లిసి అభ్యర్థులను భారీ మెజారిటీతో విజయవంతం చేయాలని విజ్ఞప్తి

**అసెంబ్లీ నియోజకవర్గ సభ్యుడు కౌసర్ మొహియుద్దీన్ జహీరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో చురుగ్గా ప్రచారం చేస్తున్నారు.**



**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్,మజ్లిస్-ఎ-ఇత్తెహాద్-ఎ-ముస్లిమీన్ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు, బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ సూచనల మేరకు, అసెంబ్లీ సభ్యుడు కౌసర్ మొహియుద్దీన్, మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జహీరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో మజ్లిస్ అభ్యర్థులకు అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా, సయ్యద్ మోయిన్ (నందీజ్), అథర్ భాయ్, అధ్యక్షుడు మజ్లిస్ జహీరాబాద్, వాజిహ్-ఉల్-జమాన్ కార్పొరేట్ లంగర్ హౌజ్ (హైదరాబాద్) మరియు ఇతరులు ఆయనతో ఉన్నారు. ఫిబ్రవరి 11న జరిగే ఈ ఎన్నికలను భారీ మెజారిటీతో విజయవంతం చేయడానికి ఇంటింటికీ వెళ్లి మజ్లిస్ అభ్యర్థులకు అనుకూలంగా తమ ఓట్లను ఉపయోగించాలని కౌసర్ మొహియుద్దీన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన ఓటర్లను కోరారు. ఓటింగ్ శాతాన్ని పెంచడంపై కూడా ఆయన నొక్కి చెప్పారు. మజ్లిస్ అభ్యర్థుల విజయం ప్రజాసేవకు మరియు ఈ ప్రాంత అభివృద్ధికి ద్వారాలు తెరుస్తుందని ఆయన అన్నారు. ప్రజలు ఓటు వేయకుండా ఉండి, ఒక్క ఓటు ఎంత తేడాను కలిగిస్తుందో ఆలోచిస్తే, రాబోయే తరాలు వారిని క్షమించవని అసెంబ్లీ సభ్యుడు షర్మియుద్దీన్ అన్నారు, ఎందుకంటే ప్రజాస్వామ్యంలో నిశ్శబ్దం అణచివేతకు మద్దతు ఇవ్వడంతో సమానం. మతతత్వం, బుల్డోజర్ రాజకీయాలు మరియు బలహీనులను అణిచివేయాలనే ఆలోచనను ఓడించడానికి ప్రజలు తమ ఓట్లను వృథా చేయవద్దని మరియు మజ్లిస్ ఎన్నికల చిహ్నం అయిన గాలిపటంపై ఐక్యంగా ముద్ర వేయాలని ఆయన కోరారు.

# పట్టణంలోనే ఆదర్శ వార్డుగా నిర్మాణానికి కృషి చేస్తా

**మౌలిక సదుపాయాల కల్పనల కోసం మొదటి ప్రాధాన్యత**

**13 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి అమన్ గౌరీ**



**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్: 13 వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రాధాన్యత క్రమంలో పెద్దపీట వేసి పట్టణంలోనే మురికి, చెత్త రహితమైన వార్డు కోసం మూడంచెల ప్రణాళికతో కృషి చేస్తానని, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పురపాలక సంఘం ఎన్నికల్లో 13 వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలవడం జరిగిందని సీనియర్ నాయకులు అమన్ గౌరీ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, కులమతాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందిస్తానని, ప్రజాస్వామ్యంలో ఓటే ప్రజలకు బలమైన ఆయుధమని, వారు ఓటుతో ఇచ్చే తీర్పుతో అభివృద్ధి ముడిపడి ఉంటుందని, నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు 13 వ వార్డు అభివృద్ధి కోసం పని చేస్తానని, నేను ఇచ్చిన వాగ్దానాలు అన్ని అమలు కోసం శయశక్తులు కృషి చేస్తూ నా జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేస్తానని, ఈ నెల 11 వ తేదీన జరగబోయే ఎన్నికల్లో నాకు ఎన్నికల సంఘం ద్వారా కేటాయించబడిన బ్యాట్ గుర్తుకు వార్డు ఓటర్లు ఓటు వేసి వార్డు అభివృద్ధి కోసం తోడ్పాటు అందించాలని అభ్యర్థి అమన్ గౌరీ కోరారు.

# బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నంగవత్ ప్రభాకర్ ను గెలిపించండి



**భూపాలపల్లి,నేటిధాత్రి:** ప్రజలు ఆశీర్వదించి గెలి పిస్తే.. పట్టణంలోనే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని 20వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నంగవత్ ప్రభాకర్ హామీ ఇచ్చారు. శనివారం 20వ వార్డులో ఇంటి ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా నంగవత్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి నిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఓపెన్ కాస్టు బ్లాంబ్ బ్లాస్ట్ కావడం వల్ల కాలనీలో పాల్గొండ్లు పలుగులు ఏర్పడ్డాయి గతంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి రెండు కోట్ల రూపాయలను సాంక్షన్ చేయించారు కానీ అప్పుడు కనులు కాలేదు ఆ నిధులతోనే తర్వాత పనులను పూర్తి చేశారు నన్ను కౌన్సిలర్గా గెలిపిస్తే మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆశీస్సులతో ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని, పాఠశాలకు ప్రహారి గోడ నిర్మాణానికి కృషి చేస్తానని తెలి పారు. కోతుల బెడద కూడా వార్డులో తీవ్రంగా ఉందని, కోతులను తరిమికొ ట్టేందుకు కొండెంగను తీసుకొస్తానన్నారు. వార్డు ప్రజలకు సేవ చేయాలనే మంచి మనస్సుతో బరిలో నిలిచానని, ప్రజలు ఆలోచన చేసి కారు గుర్తుకు ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలని నంగవత్ ప్రభాకర్ కోరారు. కాగా, ఆయనకు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పడుతున్నారు. గెలుపులో భాగస్వామ్యం అవుతామంటూ ఆయనకు భరోసా ఇస్తున్నారు.

# మున్సిపల్ ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ పార్టీ



**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రాంజోల్ 6 వార్డు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తరఫున బరిలోకి దిగిన అభ్యర్థి రెండ్ల రమ్య నాగరాజు ఫజియ బేగం మొహమ్మద్ శంషోద్దీన్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. కార్యకర్తలు, అనుచరులతో కలిసి ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, తనను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో మంచి స్పందన వ్యక్తమవుతోందని,రాంజోల్ 6 వార్డులో తమ అభ్యర్థికి అనుకూల వాతావరణం నెలకొందని పార్టీ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇటీ ప్రచార భాగంలో తిమ్మనపల్లి సర్పంచ్ నాజియా అంజుమ్ షైక్ సోహైల్ బొరేగా సర్పంచ్ నాగేందర్ పటేల్ జిర్లపల్లి సర్పంచ్ అమరేశ్వరి శివమణి ఝరాసంగం టౌన్ ప్రెసిడెంట్ ఏజాస్ బాబా వార్డ్ నెంబర్ ప్రకాష్ శశివర్ధన్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు,

# మీ ఇంటి బిడ్డగా సేవ చేస్తా

**12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గంట కళావతి**



**పరకాల,నేటిధాత్రి:** మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గంట కళావతి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి ముంగిట బొట్టు పెడుతూ, "అవ్వ ఆశీర్వదించి గెలిపించండి... మీ ఇంటి ఆడబిడ్డగా సేవ చేస్తా" అంటూ ఓటర్లను హృదయపూర్వకంగా అభ్యర్థించారు. 12వ వార్డులో గంట కళావతి చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుంచి విశేష స్పందన లభించింది. "ఎప్పటి నుంచో మమ్మల్ని కలుస్తూ మా సమస్యలను తెలుసుకుంటున్నావు... నీకే మా ఓటు" అంటూ పలువురు ఓటర్లు ఆమెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా గంట కళావతి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో ప్రజల ముందుకు వచ్చానని, తనను ఆశీర్వదిస్తే 12వ వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మీ ఇంటి బిడ్డగా సేవ చేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి

**మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్**



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఈ నెల 11 న ఎన్నికల పోలింగ్,13 న ఓట్ల లెక్కింపు ఉన్న నేపథ్యంలో రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఆర్కేసీఓఏ క్లబ్ ను మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా డిసిపి భాస్కర్ మాట్లాడారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. స్వేచ్ఛాయుత వాతావరణం లో ఎన్నికలు జరిగేందుకు జిల్లా యంత్రాంగం తో పాటు పోలీస్ సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ రమేష్, ఆర్కేపి ఎస్ఐ శ్రీధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి,అభివృద్ధి చేసి చూపిస్తా

**13 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పార్వతి విజయ...**




**రామకృష్ణాపూర్,నేటిధాత్రి:** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి పార్వతి విజయ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. మునిసిపాలిటీ ఎన్నికలలో కౌన్సిలర్ గా ఆశీర్వదించండి, అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రచారం నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. రామాలయం ఏరియాలో గడపగడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఓటర్లు సైతం బ్రహ్మరథం పట్టడంతో గెలుపు దిశగా పయనిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, ప్రజలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చెత్తా చెదారంతో నిండిపోయిన సీతారాంపల్లి గోదావరి తీరం

**శివరాత్రి సమీపిస్తున్న గోదావరి పరిశుభ్రత పనులేవి**

**అర్ధరాత్రి మందుబాబులకు అడ్డాగా మారిన గోదావరి**

**సంబంధిత అధికారుల పర్యవేక్షణ శూన్యం**



**మంచిర్యాల,నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం సీతారాం పల్లి గ్రామ సమీపాన ఉన్న గోదావరి తీరం పూర్తిగా చెత్తా చెదారం తో నిండి భక్తులకు అసౌకర్యం కలిగిస్తున్నట్లు నిత్యం గోదావరి స్థానానికి వచ్చే భక్తులు



తెలిపారు. ప్రతిరోజు వందల సంఖ్యలో గోదావరి స్నానానికి వచ్చే భక్తులకు కలుగుతున్న అసౌకర్యాల గురించి మున్సిపాలిటీ వారి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు వాపోయారు. అర్ధరాత్రి సమయంలో గోదావరి తీరాన మందుబాబులు అడ్డాగా మార్చుకొని అక్కడే మందు తాగి సీసలు పగలగొట్టి వెళ్తున్నారని స్థానికులు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కానీ, మున్సిపల్ వారు కాని స్పందించి భక్తులకు కలుగుతున్న అసౌకర్యాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరా

# బాసాని దయాకర అన్న గెలుపు కోసం



**పరకాల,నేటిధాత్రి:** మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాసాని దయాకర్ గెలుపు కోసం అధిక సంఖ్యలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఓటర్ మహాశయులను కలిసి తమ అమూల్యమైన ఓటును బాసాని దయాకర్‌కు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాసాని దయాకర్ మాట్లాడుతూ "నాకు అవకాశం ఇస్తే 9వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాను. మౌలిక సదుపాయాలు,రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు,పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే వార్డు కౌన్సిలర్‌గా పనిచేస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు,మహిళా కార్యకర్తలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.

# ప్రమాదకరమైన మలుపు వద్ద సూచిక బోర్డు అమర్చారు



**నిజాంపేట,నేటిధాత్రి:** ప్రమాదకరమైన మలుపు ఆ మలుపు వద్దే ఓ బావి ప్రమాదకరాన్ని సంతరించుకుని ఉంది. దీనిపై స్పందించిన రాంపూర్ గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్ నామమాత్రపు సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ఈ రోడ్డు గుండా సిద్దిపేట, భూంపల్లి ఇతర పట్టణాలకు ప్రజలు వెళుతుంటారని, ఈ మూలమలుపు వద్ద నీటితో కూడిన బావి ఉండడంతో.. ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నామమాత్రపు సూచిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. గ్రామస్తులు సతీష్ గౌడ్, రాజు ,స్వామి తదితరులు ఉన్నారు

# దమ్మయాత్ర ఘనంగా సాగుతోంది నిర్వాహకులు




**జహీరాబాద్,నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో దమ్మయాత్ర శుక్రవారం సాయంత్రం ఘనంగా సాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ యాత్రలో కోహిర్ టౌన్, వీఆర్తో నర్సిములు, సతీష్, నరేష్, శ్యామ్, అరుణ్, తుల్జారాం, ప్రసాద్, కుమార్, మోహన్, శ్రీకాంత్, బేగరి సురేంద, బేగరి వెంకట్, ధమ్మచార్యులు రఘువీర్, వెంకట్, హిమానియల్, అంజి, మైసమ్మ, పోచారం నుంచి ఎండి కయ్యూం, నర్సిములు, కుంచారం మాజీ సర్పంచ్ గోపాల్, మల్లేష్, వెంకటేష్, సతీష్, రాము పాల్గొన్నారు. హుగ్గెలి గ్రామం నుంచి యాత్ర పట్టణానికి చేరుకుంటుందని నిర్వాహకులు తెలిపారు. అధిక సంఖ్యలో ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 'జైభీమ్ నమ్మో బుద్ధాయ' నినాదాలు మార్మోగాయి.

# ఝరాసంగం వద్ద రోడ్డు ప్రమాదం ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు



**జహీరాబాద్,నేటిధాత్రి:** ఝరాసంగం మండలం మాచ్నూరు గ్రామ శివారులోని కేంద్రీయ విద్యాలయం దగ్గర శుక్రవారం రాత్రి 7:30 గంటలకు రోడ్డు ప్రమాదం జరిగింది. జహీరాబాద్ నుండి ఝరాసంగం వైపు వస్తున్న ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న కారును ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారుడి తలకు బలమైన గాయాలయ్యాయి. అంబులెన్స్ సహాయంతో అతన్ని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి చిలేమామిడి గ్రామానికి చెందినవాడని సమాచారం. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.







# సిట్ విచారణ తర్వాత కేసీఆర్‌లో ఆత్మవిశ్వాసం



## తొలిసారి మీడియాకు అన్ని అంశాలపై వివరణ

## కాంగ్రెస్ కంటే రేవంత్‌నే టార్గెట్ చేసుకున్న బీఆర్ఎస్



- పచ్చమీడియా అండతో కేసీఆర్‌పై దూకుడు పెంచిన రేవంత్
- మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్,బీఆర్ఎస్‌ల మధ్య పోరాటం
- మున్సిపల్ ఎన్నికలు బీఆర్ఎస్‌కు అనుకూలమైతే రేవంత్‌కు కష్టం
- కాంగ్రెస్ బాగా పుంజుకుంటే బీఆర్ఎస్‌పై రేవంత్ ఉక్కుపాదం
- ఒకవేళ కేసీఆర్ లేదా కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే రణరంగంగా రాష్ట్రం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
కేసీఆర్‌ను సిట్ విచారించిన తర్వాత అనుకున్న విధంగానే తెలంగాణ రాజకీయాల్లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అంతకుముందు హరీష్‌రావు, కేటీఆర్‌లను సిట్ విచారణకు పిలిచినప్పుడే కొంత గందరగోళం ఏర్పడింది. ఇప్పుడు ఏకంగా కేసీఆర్‌నే ప్రశ్నించడానికి పిలవడటం బీఆర్ఎస్ నాయకులకు ఎంతమాత్రం మింగుడుపడటంలేదు. ఇదిలావుండగా రావి నారాయణరెడ్డి జాతీయ పురస్కారాన్ని జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డికి అందజేసిన సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ చేసిన వ్యాఖ్యలతో గులాబీ దళంలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. రావి నారాయణరెడ్డి సర్వం త్యాగం చేసిన గొప్ప నాయకుడు. ఆయన నిబద్ధ రాజకీయాలు, సైద్ధాంతిక నిబద్ధత అన్ని కాలాల్లో చిరస్మరణీయమనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. అయితే తెలంగాణ పేరు చెప్పి వేలకోట్లు సంపాదించినవారు జాతిపిత ఎట్లా అవుతారని ఆయన ప్రశ్నించడం ఇప్పుడు తెలంగాణలో రాజకీయ గందరగోళానికి కారణం. నాటి రాజకీయ నిబద్ధత వేరు, నేటి రాజకీయ అవసరం, పరిణామ క్రమం వేరన్న సంగతి ఇక్కడ గుర్తుంచుకోవాలి. సర్వం త్యాగం చేసిన నాటి నాయకులు తమ నిబద్ధత ఆధారంగా సమాజంపై తమదంటూ ఒక బలీయమైన ము ద్రను వేసారు. నాటి కాలమాన పరిస్థితులు అటువంటివి. కానీ నేడు అంతటి నిబద్ధత ప్రదర్శించే నాయకులను రాజకీయాల్లోకే రానీయకపోగా, అవసరానికి కర్వేపాకులా వాడుకొని వదిలేసే దౌర్భాగ్య రాజకీయాలు నడిచే కాలమిది. నాటి కాలానికి అటువంటి త్యాగశీల నాయకులుండ టం వల్లనే తెలంగాణ విముక్తి సాధ్యమైంది. నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. నాటి నిబద్ధత నేడు పనిచేయదు, నేటి రాజకీయ వ్యాపారం నాడు లేదు...అంతటి డబ్బు కూడా నాడు చలామణిలో వుండేది కాదు.

దీన్ని అట్లావుంచితే ప్రస్తుతం తప్పు చేసినవారు శిక్ష అనుభవించకతప్పదనేది రేవంత్ చెబుతున్న మాట. కరక్టే! ఇందులో ఎటువంటి సందేహం లేదు. కానీ ఫోన్ ట్యాపింగే అధికారంలోని రాజకీయ పార్టీకి సంబంధం లేనప్పుడు ఇక్కడ తప్పు జరిగిందన్న ప్రశ్నే లేదన్నది బీఆర్ఎస్ వాదన. అది ప్రభుత్వ విధానాల్లో ఒక భాగం కనుక పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఇంటెలిజెన్స్ విభాగం సమాచారం సేకరించి ముఖ్యమంత్రికి నివేదించడం తప్పనిసరి అన్నది కేసీఆర్‌తో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నదాంట్లో నిజముంది. కాకపోతే ఈ విధానాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్న ఆరోపణపై సిట్ విచారణ కొనసాగుతోంది. ఈ విచారణ ఎంతగా సాగదీసినా అధికారంలో వున్న ఏ ప్రభుత్వమైనా సాధించేదేమీ వుండదు. కేవలం ప్రచారం పొందడం, ప్రత్యర్థులను దోషులుగా చిత్రీకరించడం తప్ప! ఇది అధికార కాంగ్రెస్‌కే కాదు, బీఆర్ఎస్‌కూ వర్తిస్తుంది.

ఈనెల 1వ తేదీన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఐదు గంటలపాటు విచారించింది. కక్షసాధింపు చర్యల్లో భాగంగా దీన్ని ఒకప్పటి దూరదర్శన్ సీరియల్ "విక్రమ్ ఔర్ భేతాళ్" మాదిరిగా రేవంత్ ప్రభుత్వం నడుపుతోందన్నది బీఆర్ఎస్ నాయకుల ఆరోపణ. ఎటూ తేలని ఈ సాగదీత విచారణపై తెలంగాణ ప్రజల్లో కూడా ఇదే రకమైన అభిప్రాయం ఏర్పడే అవకాశముంది. అటువంటి అభిప్రాయం ఏర్పరచడానికి బీఆర్ఎస్ చేయాల్సిందంతా చేస్తుంది కూడా! నిజం చెప్పాలంటే రెండేళ్లక్రితం కేసీఆర్ మీద ప్రజల్లో వున్న వ్యతిరేకత ఇప్పుడు కచ్చితంగా తగ్గింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది రేవంత్ ఛరిష్మాకంటే, కేసీఆర్‌మీద వున్న వ్యతిరేకతే ప్రధాన కారణం! అందువల్ల ఈ వ్యతిరేకత తీవ్రత తగ్గిందంటే కాంగ్రెస్‌కు ఇబ్బందులు ఖాయం! తనమీద వ్యతిరేకత క్రమంగా తగ్గుతున్నదన్న సంగతినిపసిగట్టడం వల్లనే విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన కేసీఆర్‌లో ఆత్మవిశ్వాసం తొణికిసలాడింది. ఆయన తన పూర్వశైలిని ప్రదర్శించడమే ఇందుకు తార్కాణం. ఇదే సమయంలో తన ప్రభుత్వంపై గతంలో వచ్చిన అపోహలను తొలగించడానికి ఆయన ప్రయత్నించారు. తనపై తీ వ్ర ప్రతికూలత వున్నప్పుడు ఏం చెప్పినా, కేవలం సమర్థించుకోవడానికి, తప్పు కప్పిపుచ్చుకోవడానికి చెప్పారంటారు. కానీ పార్టీ ఓటమి తర్వాత కేసీఆర్ ఇప్పటివరకు ఇంతటి వివరణాత్మక మీడియా సమావేశం ఎప్పుడూ పెట్టలేదు.

పరిశీలిస్తే కేటీఆర్, హరీష్‌రావు లేదా మరే ఇతర బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌ను టార్గెట్ చేసేదానికంటే, కేవలం రేవంత్‌పైనే తమ దృష్టినంతా కేంద్రీకరిస్తున్నారు. రేవంత్ కూడా కేసీఆర్ ఇ మేజ్‌ను ప్రజల మనోఫలకాలనుంచి తొలగించడానికి శతథా ప్రయత్నిస్తున్నా సాధ్యం కావడంలే దు. ఎందుకంటే తెలంగాణ ప్రజల్లో భావోద్వేగం ఎక్కువ. అంతేకాని ఆంధ్రలో మాదిరిగా అవసరాన్ని బట్టి అభిప్రాయాన్ని మార్చుకోవడం వుండదు. ఇప్పటివరకు నడిచిన ప్రతికూల కాలంలో తగ్గివున్న కేసీఆర్ ఇప్పుడు సమయ సానుకూలతను పసిగట్టి దీన్ని పూర్తిస్థాయికి తీసుకెళ్లడానికి సమావేశాలతో కూడిన ఒక కార్యాచరణను ప్రకటించారు. మారిన పరిస్థితుల్లో తెలంగాణలో ఇప్పుడు బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అనేదానికంటే, కేసీఆర్ వర్సెస్ రేవంత్ అనడం సముచితంగా వుంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలు కాంగ్రెస్ సీనియర్ నేతలను క్రమంగా తెరవెనక్కు నెట్టేస్తున్నాయి. రేవంత్ "కాంతి"లో వీరు వెలగాల్సిందే తప్ప, స్వయం ప్రకాశం లేదు! అయితే రేవంత్ మాత్రం కేసీఆర్‌పై విమర్శల దాడులు ముమ్మరం చేశారు. తనను తాను ఒక బాధితుడిగా చెప్పుకోవడానికి కేసీఆర్ ప్రయత్నించకుండా,ఓటమిని అంగీకరించి, విచారణను ఎదుర్కొనాలని రేవంత్ కోరుతున్నారు. మరిప్పటివరకు జరిగింది విచారణే కదా! కానీ కేసీఆర్‌పై విచారణ జరపడం అదీ మున్సిపల్ ఎన్నికలు మరో పదిరోజులున్న తరుణంలో చేస్తున్న ఈ తంతంగం కాంగ్రెస్‌కు ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. అసలిప్పుడు కాంగ్రెస్ కనుమరుగై, రేవంత్ మాత్రమే కనిపిస్తున్నారు. ఆయనకు అండగా పచ్చమీడియా మరింత బహిరం గంగా నిలబడటాన్ని కేసీఆర్ కచ్చితంగా తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొ ట్టేందుకు ఉపయోగించుకోవడం ఖాయం.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో, తెలంగాణ ఆవిర్భావం దుస్సాధ్యమన్న అభిప్రాయం బలంగా వున్న కాలంలోనే కేసీఆర్, చిమ్మ చీకటిలో ఎవరూ తోడురాని స్థితిలో ఒంటరిగా గుడ్డి లాంతరు చేతబూని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన నాయకత్వ పటిమ ఆయనది.అంతటి కఠిన పరిస్థితులను ఎదుర్కొన్న అపార అనుభవం ముందు ప్రస్తుత ప్రతికూలతను ఆయన అంతపెద్ద ఇబ్బందిగా పరిగణించబోరు. కాకపోతే ఇప్పటివరకు తనపట్ల ప్రజల్లో వున్న వ్యతిరేకత తీవ్రత తగ్గేవరకు వేచివుండి, ఇప్పుడు తన వాదనను స్పష్టంగా వినిపించే అవకాశం వచ్చిందన్న భావన ఆయన నిన్న మీడియాతో మాట్లాడిన మాటల తీరులో వెల్లడైంది.

ఇదే సమయంలో రేవంత్ చేసే ప్రతి విమర్శను సమర్థవంతంగా ఎదుర్కొనడంలో కేటీఆర్, హరీష్‌రావులు చూపుతున్న చురుకుదనం మరింత పదును సంతరించుకోవడం గమనార్హం. ఇదిలా వుండగా టెలిఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఇప్పటికే నలుగురు పోలీసు అధికార్లను అరెస్ట్‌చేసిన నేపథ్యంలో, వారిచ్చిన సమాచారం ఆధారంగా రాబోయే కాలంలో కేసీఆర్ లేదా కేటీఆర్‌లను అరెస్ట్ చేయడానికి నిర్ణయిస్తే, రాష్ట్రంలో పెద్దఎత్తున రాజ్యాంగ సంక్షోభం ఏర్పడే అవకాశంలేకపోలేదు. అయితే మరో పదిరోజుల్లో జరగబోతున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈ సిట్ విచారణనుకాంగ్రెస్, బీఆర్ఎస్‌లు తమకు అనుకూలంగా మలచుకోవడానికి తీవ్రంగా యత్నిస్తున్నాయి. కేసీఆర్‌ను దోషిగా నిలబెట్టడానికి రేవంత్‌కు ఆంధ్ర మీడియా అండగా నిలబడిన నేపథ్యంలో, తెలంగాణ సాధించడానికి చావునోట్లో తలబెట్టిన తనను రాజకీయంగా వేధింపులకు గురిచేస్తున్నారన్నఅంశాన్ని, జలవివాదాలపై రేవంత్ ఆంధ్రకు అనుకూలంగా వ్యవహరిస్తు న్నారన్న సంగతిని కేసీఆర్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి సెంటిమెంట్‌ను ఎగదోసే అవకాశాలే అధికం. ఈ పరస్పర రాజకీయ చదరంగంలో ఒకవేళ బీఆర్ఎస్ ఆధిపత్యం సాధిం చి ఎక్కువ మున్సిపల్ స్థానాలను చేజిక్కించుకుంటే, రేవంత్‌కు కష్టాలు తప్పవు. బీఆర్ఎస్ పుంజుకోకపోయినా, గతం కంటే పట్టుకో ల్పోయినా, కేసీఆర్ లేదా కేటీఆర్ అరెస్ట్‌లు తప్పవనుకోవాలి. ఆవిధంగా ప్రత్యర్థి బలహీనంగా వున్నప్పుడే నిర్వీర్యం చేయాలన్న 'చంద్రబాబు' వ్యూహాన్ని రేవంత్ అమలు చేయవచ్చు. ఈ రెండు అంశాల్లో ఏది జరిగినా ఇప్పటివరకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను విమర్శిస్తున్న బీజేపీ తానే ప్రత్యా మ్నాయ ప్రతిపక్షమన్న బ్రాండ్‌ను ఏర్పరచుకోవడానికి తప్పక ప్రయత్నిస్తుంది.ఇప్పుడు మున్సిప ల్ ఎన్నికలు రేవంత్ సుస్థిర తకు, కేసీఆర్ తిరిగి తన స్థానాన్ని నిలుపుకునేందుకు జరిపే పోరాటానికి ఒక గీటురాయిగా పరిగణించాల్సి వస్తున్నది. ఒకరకంగా రాజకీయంగా ఇది "చావో–రేవో"అనే పరిస్థితి రేవంత్, కేసీఆర్‌లకు ఏర్పడగా, మిగిలిన కాంగ్రెస్ సీనియర్ నేతలకు స్వయం ప్రకాశంలేని ఈ పదవుల్లో కొనసాగినా లేక ప్రతిపక్షంలో వున్నా వుండేది, పోయేది ఏమీ లేదు.


"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం
చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం
మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు




# ఆహ్వానం

పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" "శక్తి బ్రాడ్ కాస్టింగ్స్" ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
"యూట్యూబ్ ఛానల్" కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**




# విటమిన్ బి12 లోపిస్తే ఏయే ఆహారాలను తినాలి..?

మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లలో విటమిన్ బి12 కూడా ఒకటి. దీన్నే సయానో కోబాలమైన్ లేదా కోబాలమైన్ అని పిలుస్తారు. మన శరీరంలో అనేక జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో విటమిన్ బి12 ముఖ్య పాత్ర పోషిస్తుంది. నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. డీఎన్ఏ సంశ్లేషణకు సహాయం చేస్తుంది. విటమిన్ బి12 లోపం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇవి కొందరిలో పలు లక్షణాలను కలగజేస్తాయి. విటమిన్ బి12 లోపం వల్ల కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో స్వల్ప లేదా తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. ఇవి ఒక్కొక్కరిలో వేర్వేరుగా ఉంటాయి. విటమిన్ బి12 లోపం వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.




### ఎందుకు వస్తుంది..?

విటమిన్ బి12 మనకు అధికంగా మాంసం లేదా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. అందువల్ల మాంసాహారాల్లో ఈ సమస్య కనిపించడం అరుదు. శాకాహారుల్లో, కనీసం కోడిగుడ్లు తినని వారు లేదా పాలు తాగని వారు, పెరుగు, నెయ్యి వంటివి కూడా తినని వారిలో ఈ విటమిన్ లోపం ఏర్పడుతుంది. కొందరు మాంసాహారం తింటున్నా ఇతర పోషకాహారాలను తినకపోవడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. ఆటో ఇమ్యూన్ వ్యాధి ఉంటే అలాంటి వారి శరీరం విటమిన్ బి12 ను సరిగ్గా శోషించుకోలేదు. దీంతో కూడా ఈ విటమిన్ లోపం ఏర్పడుంది. జీర్ణాశయ, పేగుల సమస్యలు ఉన్నా, శస్త్ర చికిత్సలు జరిగిన వారిలో, డయాబెటిస్ లేదా గ్యాస్ ట్రబుల్ మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుంది. విటమిన్ బి12 లోపం ఉంటే తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. చేతులు, పాదాల్లో స్పర్శ లేనట్లు ఉంటుంది లేదా సూదుల్తో గుచ్చినట్లు ఉంటుంది.

### ఎవరికి ఎంత కావాలి..?

విటమిన్ బి12 లోపం ఉన్నవారిలో కొందరికి చర్మం పాలిపోయి లేదా పసుపు రంగులో కనిపిస్తుంది. నాలుక వాపులకు గురై ఎరుపు రంగులో దర్శనమిస్తుంది. ఆకలి అనిపించదు. ఏ ఆహారం తినాలనిపించదు. బరువు తగ్గుతారు. ఏ విషయంపై కూడా ధ్యాస పెట్టలేకపోతుంటారు. శ్వాస తీసుకోవడంలో సమస్యగా అనిపిస్తుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత లోపిస్తాయి. కొందరు డిప్రెషన్ బారిన పడతారు. చిరాగ్గా అనిపిస్తుంది. ఇక రోజుకు ఎవరికి ఎంత మోతాదులో విటమిన్ బి12 అవసరం అవుతుందనే విషయానికి వస్తే 19 ఏళ్లకు పైబడిన వారికి రోజుకు 2.4 మైక్రోగ్రాముల మేర విటమిన్ బి12 అవసరం. గర్భిణీలకు రోజుకు 2.6 మైక్రోగ్రాముల మేర ఈ విటమిన్ కావాలి. పాలిచ్చే తల్లులు రోజుకు 2.8 మైక్రోగ్రాముల విటమిన్ బి12ను తీసుకోవాల్సి ఉంటుంది. విటమిన్ బి12 లోపం ఉన్నవారికి వైద్యులు మందులను ఇస్తుంటారు. విటమిన్ బి12 ట్యాబ్లెట్లను డాక్టర్ సలహా మేరకు వేసుకుంటే ఈ లోపం తగ్గుతుంది. సాధారణంగా 500 మైక్రోగ్రాముల విటమిన్ బి12 ట్యాబ్లెట్‌ను మింగితే అందులో శరీరం కేవలం 10 మైక్రోగ్రాముల విటమిన్ బి12 ను మాత్రమే శోషించుకుంటుంది.

### ఈ ఆహారాల్లో..

విటమిన్ బి12 మనకు ఎక్కువగా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. మటన్ లివర్, కిడ్నీలు, చేపలు, రొయ్యలు, పాలు, చీజ్, పెరుగు, కోడిగుడ్లు, చికెన్ వంటి ఆహారాలను తరచూ తింటుంటే విటమిన్ బి12ను పొందవచ్చు. పలు శాకాహారాల్లోనూ మనకు విటమిన్ బి12 స్వల్ప మోతాదులో లభిస్తుంది. ఫోర్టిఫైడ్ సిరియల్స్, సోయా పాలు, బాదం పాలు, న్యూట్రిషనల్ ఈస్ట్, పుట్టగొడుగులు వంటి శాకాహారాలను తినడం వల్ల కూడా విటమిన్ బి12 లభిస్తుంది. కానీ వీటిల్లో స్వల్ప మోతాదులో మాత్రమే ఈ విటమిన్ ఉంటుంది. ఇలా విటమిన్ బి12 ఉన్న ఆహారాలను రోజూ తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# రోజూ వీటిని తినండి..!

## కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు



ప్రస్తుత తరుణంలో అధిక కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. శరీరంలో కొలెస్ట్రాల్ నిల్వలు పేరుకుపోవడం కారణంగా గుండె జబ్బులు కూడా వస్తున్నాయి. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటు బారిన పడి చనిపోతున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్నాయని తెలియడం లేదు. దీంతో ముప్పు ఏర్పడుతోంది. కనుక ప్రతి ఒక్కరు వయస్సుతో సంబంధం లేకుండా కనీసం ఏడాదికి ఒకసారి అయినా సరే లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు చేయించుకుని కొలెస్ట్రాల్ స్థాయిలను చెక్ చేసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. దీని వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉందీ లేనిదీ సులభంగా గుర్తించవచ్చని, కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే అందుకు అనుగుణంగా చికిత్స తీసుకోవచ్చని, దీంతో గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చని చెబుతున్నారు. అయితే కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ వ్యాయామం చేయడంతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. ఇక అందుకు ఏమేం ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఓట్స్..

కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఓట్స్ అద్భుతంగా పనిచేస్తాయి. వీటిల్లో బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది జెల్ లాంటి పదార్థం. కనుక ఓట్స్‌ను తిన్నప్పుడు ఇది మన శరీరంలో కొలెస్ట్రాల్‌కు అతుక్కుపోతుంది. అనంతరం వ్యర్థం రూపంలో బయటకు వస్తుంది. కనుక ఓట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. ఓట్స్‌ను కొందరు రోజూ ఉదయం పాలతో కలిపి తింటారు. లేదా ఓట్‌మీల్, ఉప్మా లాగా ఓట్స్‌ను తయారు చేసి తినవచ్చు. ఓట్స్ లాగే బార్లీ గింజలు కూడా మేలు చేస్తాయి. వీటిల్లోనూ బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది కూడా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. బార్లీ గింజలను ఉడకబెట్టి తినవచ్చు. లేదా నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజూ తాగవచ్చు. దీంతో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. అలాగే బాదంపప్పు, వాల్ నట్స్, అవిసె గింజలను తినడం వల్ల కూడా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఫైబర్, ప్లాంట్ స్టెరాల్స్ కూడా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక రోజూ వీటిని గుప్పెడు మోతాదులో నానబెట్టి తింటుంటే మేలు జరుగుతుంది.

### చేపలు..

చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల రక్త నాళాలు, గుండె కండరాల వాపులు తగ్గిపోతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. తరచూ చేపలను ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. శనగలు, పప్పు దినుసులు, కిడ్నీ బీన్స్ వంటి వాటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని తింటే కొలెస్ట్రాల్‌ను శరీరం శోషించుకోకుండా చూస్తాయి. దీని వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఈ పప్పు దినుసులను రోజూ కూరల్లో వేసి తినవచ్చు. లేదా నేరుగా ఉడకబెట్టి తినవచ్చు.

### పండ్లు..

అవకాడోలలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. యాపిల్ పండ్లు, బెర్రీలు, సిట్రస్ జాతికి చెందిన పండ్లను తింటున్నా కూడా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. బెండకాయలు, వంకాయలు వంటి కూరగాయలు కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయం చేస్తాయి. కనుక వీటిని కూడా తరచూ తినాలి. ఇలా పలు రకాల ఆహారాలను తరచూ తినడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు.

# ఇది.. పిచ్చి మొక్క అనుకుంటే పొరపాటు పడినట్లే..!

మన చుట్టూ పరిసరాల్లో అనేక రకాల మొక్కలు పెరుగుతుంటాయి. వాటిల్లో ఔషధ గుణాలు ఉండే మొక్కలు చాలానే ఉన్నాయి. కానీ వాటి గురించి చాలా మందికి తెలియదు. వాటిని చూస్తే చాలా మంది పిచ్చి మొక్కలని అనుకుంటారు. అయితే అవి అందించే ప్రయోజనాల గురించి చాలా మందికి అవగాహన లేదు. ఇప్పుడు చెప్పబోయే మొక్క కూడా అలాంటిదే. అదే వాము మొక్క. చూసేందుకు ఇది పిచ్చి మొక్కలా ఉంటుంది. కానీ ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అద్భుతమైన లాభాలను అందిస్తుంది. వాము మొక్క ఆకులు వాము వాసననే కలిగి ఉంటాయి. వీటిని నీటిలో మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. వాము మొక్క పలు వ్యాధులను నయం చేస్తుందని వారు అంటున్నారు.



జీర్ణ, శ్వాసకోశ సమస్యలకు..

వాము మొక్క ఆకులు జీర్ణ సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో ఉండే పలు సమ్మేళనాలు మన జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తాయి. దీంతో జీర్ణశక్తి మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. వాము ఆకుల నీళ్లను తాగడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోవడంతోపాటు కడుపు నొప్పి తగ్గుతుంది. తీవ్రమైన గ్యాస్ సమస్య ఉన్నవారికి ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలోనూ ఈ ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి. దగ్గు, జలుబు, ఇతర శ్వాస సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస నాళాలు క్లియర్‌గా మారి గాలి సరిగ్గా లభిస్తుంది. ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం పొందవచ్చు. ఆస్తమా, బ్రాంకైటిస్ ఉన్నవారికి సైతం మేలు జరుగుతుంది.

### రోగ నిరోధక శక్తికి..

వాము ఆకుల్లో థైమోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ సెప్టిక్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల వాము ఆకులను పేస్ట్‌లా చేసి చర్మంపై రాస్తుంటే చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. గజ్జి, తామర వంటి చర్మ వ్యాధుల నుంచి బయట పడవచ్చు. వాము ఆకుల్లో ఉండే మినరల్స్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. చిన్నారులకు సైతం ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ వ్యాధుల బారిన పడకుండా ఉంటారు. ఆరోగ్యం మెరుగు పడుతుంది.

వాము ఆకులను నోట్లో వేసుకుని నమిలితే ఎంతో మేలు జరుగుతుంది. ఈ ఆకుల్లో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు నోట్లో ఉండే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వాము ఆకుల నీళ్లను తాగుతుంటే బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఈ ఆకుల నీళ్లను సేవిస్తే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. వాము ఆకులను నీటిలో వేసి మరిగించి తాగవచ్చు. లేదా ఈ ఆకుల జ్యూస్‌ను కాస్త తీసి దాన్ని కొద్దిగా తేనెతో కలిపి తీసుకోవచ్చు. చర్మంపై పూతగా ఉపయోగించవచ్చు. లేదా మీరు రోజూ చేసుకునే కూరల్లో, ఇతర వంటల్లోనూ వేయవచ్చు. ఇలా ఈ ఆకులతో అనేక లాభాలను పొందవచ్చు.

# వర్షాకాలం.. ఈ కూరగాయలు తినే ముందు 100 సార్లు ఆలోచించండి..!



కూరగాయలు ప్రయోజనకరంగా ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే వాటిలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. కూరగాయలను క్రమం తప్పకుండా తీసుకుంటే, అనేక వ్యాధుల నుండి ఉపశమనం పొందుతారు. అయితే, వర్షాకాలంలో ఈ కూరగాయలు తినడం ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, ఏ కూరగాయల గురించి వారు హెచ్చరిస్తున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..

### కాలీఫ్లవర్

వర్షాకాలంలో కాలీఫ్లవర్ తినడం మంచిది కాదు, ఎందుకంటే తేమ కారణంగా బ్యాక్టీరియా, పురుగులు పెరిగే అవకాశం ఉంది. కాలీఫ్లవర్‌లో తేమ ఎక్కువగా ఉండటం వలన, అది త్వరగా పాడైపోయే అవకాశం ఉంది. కడుపు ఇన్ఫెక్షన్లకు కూడా కారణం కావచ్చు.

### వంకాయ

వంకాయలలో కూడా టేప్‌వార్మ్ కనిపించే అవకాశం ఉంది. కోసేటప్పుడు పురుగులు కనిపిస్తే, మొత్తం వంకాయను పారవేయాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కొన్ని పురుగులు వంట తర్వాత కూడా జీవించగలవు, వీటిని తింటే ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. దాని లార్వా మెదడులోకి ప్రవేశిస్తే, అది ప్రాణాంతక పరిణామాలను కలిగిస్తుంది.

### బీరకాయ

బీరకాయ వర్షాకాలంలో సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఫైబర్ పరంగా గొప్ప కూరగాయ. కానీ వర్షాకాలంలో ఇది కీటకాలతో ఉంటుంది. దానిలో ఉండే పురుగులు చాలా చిన్నవిగా ఉంటాయి. ఈ పురుగులను తింటే, అవి శరీరంలోకి ప్రవేశించి మెదడుకు చేరుతాయి. ఇవి ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి.

### క్యాబేజీ

క్యాబేజీ పొరల మధ్య టేప్‌వార్మ్‌లు దాక్కునే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ పురుగులు చాలా వేగంగా పెరుగుతాయి. వాటిని శుభ్రం చేసి సరిగ్గా ఉడికించకపోతే, వాటి గుడ్లు జీర్ణవ్యవస్థలోకి ప్రవేశించి శరీరం లోపలికి, మెదడులోకి కూడా చేరుతాయి. మీరు తినాలని అనుకుంటే క్యాబేజీని ఉపయోగించే ముందు నీటిలో మరిగించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

### క్యాప్సికమ్

క్యాప్సికమ్ లోపలి భాగంలో టేప్‌వార్మ్‌లు ఉండవచ్చు. సరిగ్గా కడగకపోతే, టేప్‌వార్మ్ గుడ్లు శరీరంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి.

# ఈ పువ్వు షుగర్ పేషెంట్లకు దివ్యౌషధం!

అరటిపండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. కానీ అరటి పువ్వు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో మీకు తెలుసా? అవును. అరటి పువ్వు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇందులో ఫైబర్, ప్రోటీన్, కాల్షియం, పొటాషియం, భాస్వరం, ఇనుము వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు, ఇది అనేక తీవ్రమైన వ్యాధుల నుండి దూరంగా ఉండటానికి సహాయపడుతుంది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో దీనిని వివిధ వంటకాల రూపంలో తీసుకుంటారు. ఆయుర్వేదంలో దీనిని ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇన్ని ఉపయోగాలున్న ఈ పువ్వు ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిది? దీన్ని ఎందుకు తినాలో తెలుసుకోండి.



### డయాబెటిస్

టైప్ 2 డయాబెటిస్ రోగులకు అరటి పువ్వు ఒక దివ్య ఔషధం. ఇది చక్కెర స్థాయిలను తగ్గించి షుగర్ నియంత్రణకు సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు ఈ పువ్వును క్రమం తప్పకుండా తినాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

### ఒత్తిడి, నిరాశ దూరం

అరటిపండ్లలో మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు, యాంటీ-డిప్రెసెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి టెన్షన్ తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతే కాదు అవి భయాందోళనలు, నిరాశ ఎదుర్కోవడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. నెగెటివ్ ఆలోచనల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచుతాయి.

### జీర్ణవ్యవస్థ సక్రియం

అరటి పువ్వు ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది కడుపు సంబంధిత వ్యాధులను దూరంగా ఉంచేందుకు దోహదం చేస్తుంది. కడుపు నొప్పి, వాంతులు లేదా విరేచనాలు వంటి కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే.. అరటి పువ్వును క్రమం తప్పకుండా తినడం చాలా మంచిది.

### రక్తహీనత

ఇనుము అధికంగా ఉండే అరటి పువ్వు రక్తహీనతను నివారించడానికి ప్రభావవంతమైన ఔషధంగా పనిచేస్తుంది. అంతే కాదు, రక్తహీనతకు సంబంధించిన ఇన్ఫెక్షన్ల నుండి దూరంగా ఉండటానికి కూడా ఇది సహాయపడుతుంది. రక్తహీనతతో బాధపడేవారు అరటి పువ్వును క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకుంటే మేలు.

(NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు నేటిధాత్రి బాధ్యత వహించదు.)

# మన పూర్వీకులు అరటి ఆకుల్లో ఎందుకు తినేవారో తెలుసా?



మన పూర్వీకుల్లో దాదాపు అందరూ అరటి ఆకుల్లోనే తినేవారు. దక్షిణ భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో నేటికీ చాలా మంది అరటి ఆకులపైనే తినడానికి ఇష్టపడతారు. సాధారణంగా అయితే పండుగలు , శుభకార్యాలు, వివాహాలు, ఇతర ప్రత్యేక సందర్భాలలో అరటి ఆకుల్లో భోజనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇది మన పూర్వీకుల నుండి వచ్చిన ఆచారం మాత్రమే కాదు, పర్యావరణానికి మేలు చేసే మంచి మార్గం కూడా. కానీ చాలా మందికి దీని ప్రయోజనాల గురించి తెలియదు. ఆయుర్వేదం ప్రకారం, అరటి ఆకులపై తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇంతకీ, అరటి ఆకుల్లో తింటే కలిగే లాభాలేంటి? ఎందుకు మంచిదో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.

### రోగనిరోధక శక్తి పెరుగుదల

అరటి ఆకులలో పాలీఫెనాల్స్ అనే యాంటీఆక్సిడెంట్లు, ఇతర సహజ పోషకాలు ఉంటాయి. ఇవి హానికరమైన బ్యాక్టీరియాను నిరోధిస్తాయి. వేడి ఆహారాన్ని అరటి ఆకులపై వడ్డించినపుడు.. ఆకులోని ఈ పోషకాలు తేలికగా ఆహారంతో కలిసిపోయి ప్రత్యేక రుచిని ఇవ్వడంతో పాటు శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి.

### ఆహార రుచిని పెంచుతుంది

మెత్తని అరటి ఆకుపై రుచికరమైన వేడి ఆహారాన్ని వడ్డించినప్పుడు ఒక ప్రత్యేకమైన సహజ వాసన వెలువడుతుంది. ఈ వాసన భోజనాన్ని మరింత రుచికరంగా చేస్తుంది.

### పర్యావరణ పరిరక్షణ

అరటి ఆకులు పూర్తిగా సహజమైనవి. నూరుశాతం భూమిలో కరిగిపోతాయి. వీటిని పారవేసిన తర్వాత సహజంగా కుళ్ళిపోయి నేలకు ఎరువుగా మారుతాయి. ప్లాస్టిక్ లేదా ఇతర పదార్థాల మాదిరిగా ఇవి పర్యావరణానికి ఏ విధంగానూ హాని కలిగించవు.

### వేడి ఆహారం

అరటి ఆకుల్లో వేడి వంటకాలను వడ్డించినపుడు చీలిపోవు. వాటిపై ఉన్న సహజ మైనపు పొర ఆహారం అంటుకోకుండా నిరోధిస్తుంది. అదనంగా, వేడి కారణంగా ఎటువంటి హానికరమైన రసాయనాలు ఉత్పత్తి కావు.

### జీర్ణక్రియకు మంచిది

అరటి ఆకుల్లో తినడం వల్ల జీర్ణక్రియ బాగా జరుగుతుంది. ఆయుర్వేదం ప్రకారం, ఈ ఆచారం శరీరంలో సానుకూల శక్తిని, ఆరోగ్యాన్ని పెంచుతుంది.

అరటి ఆకుల్లో విటమిన్లు బి, సి, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటిలో ప్రతిరోజూ భోజనం తినడం వల్ల మధుమేహం, అధిక బరువు, అజీర్ణం, ఆస్తమా వంటి సమస్యలు తొలగిపోతాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారికి ఈ పద్ధతి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు నేటిధాత్రి బాధ్యత వహించదు.)

# విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం

డెస్క్, నేటిధాత్రి:
దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైఫల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన



తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచనల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్థానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీఏ ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషిగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

# అమెరికాతో ఒప్పందం మనకే నష్టం



- మన రైతులకు తీరని అన్యాయం జరగనుంది
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ్ విమర్శలు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాల్ని తగ్గించడం వల్ల అమెరికా రైతులకే ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇటీవల విడుదల చేసిన అమెరికా-భారత్ సంయుక్త ప్రకటనలో.. ఆ ఒప్పందంకి సంబంధంచిన వివరాలేమీ లేవు. భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదనే విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. అలాగే రష్యా నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తే 25 శాతం జరిమానాను భారత్‌పై తిరిగి విధించ్చని అమెరికా ప్రకటించింది' అని రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడిని ఆయన విమర్శించారు. ట్రంప్‌తో మోడీ దిగిన ఫొటోలను ప్రస్తావిస్తూ.. 'ఫొటో ఆప్స్ భారతదేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని, దౌత్య వైఫల్యాన్ని సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతీయ రైతులను పణంగా పెట్టి అమెరికన్ రైతులకు సహాయం చేయడానికి భారతదేశం దిగుమతి సుంకాలను తగ్గిస్తుంది. ఈ ఒప్పందంతో అమెరికా నుండి భారత్ వార్షిక దిగుమతులు మూడురెట్లు పెరుగుతాయి. మన దీర్ఘకాల వస్తువుల వాణిజ్య మిగులు తుడిచిపెట్టు కుపోతుంది. భారత్ నుంచి అమెరికాకు ఐటి, ఇతర సేవల ఎగుమతులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతుంది. అలాగే అమెరి కాకు ఎగుమతులు చేసే భారత్ వస్తువు లపై గతకంటే ఎక్కువ సుంకాలు విధిస్తారు. దీన్నిబట్టి చూస్తే.. ట్రంప్‌ను చేసుకున్న కౌగిలింతలు, దిగిన ఫొటోలు పెద్దగా ఫలించలేదు. నమస్తే ట్రంప్.. హౌడీ మోడీపై స్కోర్ చేసింది. స్నేహితుడు ఇకపై స్నేహితుడు కాదు అని జైరాం రమేశ్ అన్నారు.

# రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధికి కృషి



- కేరళ తరహాలో హౌజ్ బోట్ల నిర్మాణం
- పర్యాటక రంగానికి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యం
- నంది అవార్డులపై త్వరలోనే నిర్ణయం
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

రాజమండ్రి, నేటిధాత్రి:
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచన మేరకు రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధి చేస్తున్నాం.. సినిమా టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాజమండ్రిలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పర్యాటక రంగానికి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం సుమారు రూ.150 కోట్ల పెట్టుబడులు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. సినిమా టూరిజం అభివృద్ధి ద్వారా రాష్ట్రానికి కొత్త గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇక, కేరళ మోడల్‌ను అనుసరిస్తూ రాజమండ్రి, విజయవాడ నగరాల్లో హౌస్ బోట్లను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉ ందని కందుల దుర్గేష్ తెలిపారు. గోదావరి నదిని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసి దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యమన్నారు. అయితే, గత వైసీపీ పాలనలో పర్యాటక రంగం పూర్తిగా నాశనమైందని మంత్రి విమర్శించారు. టూరిజంతో పాటు కళాకారులను కూడా మోసం చేశారని ఆరోపించారు. కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు ఇకపై ఉగాది అవార్డులు అందజేస్తామని ప్రకటించారు. ఽూష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు మంత్రి కందుల దుర్గేష్? ఇందులో అధిక శాతం ఉద్యోగాలు పర్యాటక శాఖ ద్వారా కల్పించాలన్నదే పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయుడు ప్రభుత్వ సంకల్పం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా సాగుతోందని మంత్రి అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందన్నారు.
హైదరాబాద్‌లో హైటెక్ సిటీ తరహాలో అమరావతిలో 'క్వాంటమ్ వాలీ' నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.428 కోట్ల పెట్టుబడులు సమకూర్చినట్లు చెప్పారు. మరోవైపు.. 2027 జూన్ 26 నుంచి 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని మంత్రి ప్రకటించారు. గోదావరి నది పొడవున ఎక్కడ స్నానం చేసినా పుష్కర పుణ్యం లభిస్తుందనే విధంగా ప్రచారం చేస్తామని తెలిపారు. టూరిజం, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఈ సందర్భంగా కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. నంది అవార్డులపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన చేశారు. నంది నాటకోత్సవాలు, అవార్డులపై కార్యాచరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడామని తెలిపారు. రెండు, మూడు నెలల్లోనే నంది అవార్డులు ప్రదానం చేస్తామని స్పష్టం చేశారు. ఫిలిం టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. కొత్త టూరిజం పాలసీ ద్వారా ఏపీలో 4,373 హోటల్స్‌లో రూమ్‌లు ఏర్పాటు చేశామని మంత్రి దుర్గేశ్ పేర్కొన్నారు. రూ.428 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని వివరించారు. ఈ ఏడాది నుంచి సీ ప్లేన్ టూరిజాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. 7 యాంకర్ హబ్‌లు ఏర్పాటు చేశామన్న ఆయన.. రూ.115 కోట్లతో హరిత హోటల్స్‌ను ఆధునికీకరించామని వెల్లడించారు. పురాతన మండువా ఇళ్లను.. హోంస్టేలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఏపీలో ఉన్న 21 పుణ్యక్షేత్రాల్లో టెంట్‌హౌస్‌లు ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. ఏపీలో 21 హౌస్‌బోట్లు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. ఈ ఏడాది జూన్ 26 నుంచి జులై 7 వరకు గోదావరి పుష్కరాలని అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ పుష్కరాల్లో తొక్కిసలాట ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. సూర్యరాయ ఆంధ్ర నిఘంటువును తిరిగి ముద్రించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. అంతర్జాతీయ పర్యాటక డెస్క్‌ను ఏర్పాటు చేస్తామన్న దుర్గేశ్.. వెల్‌నెస్ సెంటర్లను సముద్ర తీర ప్రాంతంలో ఏర్పాటుచేసి పర్యాటక భవన్‌ను అమరావతిలో ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో పర్యాటక రంగాన్ని నాశనం చేశారని ఆరోపించారు. జగన్ హయాంలో కళాకారులను హీనంగా చూశారని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.


# అభివృద్ధే మా అజెండా



- కాంగ్రెస్ రెండున్నరేళ్లలో అభివృద్ధి శూన్యం
- పదేళ్లలో తూప్రాన్ రూపురేఖలు మార్చింది కేసీఆర్.. నేడు గుంతల రోడ్లకు డాంబర్ వేసే దిక్కులేదు.
- 200 ఉన్న ఇంటి పన్నును 1000 చేసి పేదోడి నడ్డి విరిచారు.
- ఆసుపత్రి ఉంది కానీ డాక్టర్లు లేరు.. తూప్రాన్ రోగులను గాలికి వదిలేశారు.
- నాడు నీళ్ల కోసం బిందెల యుద్ధం.. నేడు ఇంటింటికి నల్లా ఇచ్చిన కేసీఆర్.
- పువ్వు గుర్తుకు ఓటేసినా.. మోరీలో పారేసినా ఒక్కటే.
- రేవంత్ రెడ్డి బూతుల ముఖ్యమంత్రి.. అతను ఒక బూతు పిత..
- ఆధిపత్యం కావాలా? అభివృద్ధి కావాలా? తూప్రాన్ ప్రజలు ఆలోచించాలి : మాజీ మంత్రి హరీష్ రావు

సిద్దిపేట, నేటిధాత్రి:
తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లాపూర్ చౌరస్తా నుంచి తూప్రాన్ బస్టాండ్ వరకు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా తూప్రాన్ అభివృద్ధిని గుర్తు చేస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఒకప్పుడు తూప్రాన్‌లో మంచినీళ్ల కోసం ప్రజలు మూడు రోజులకోసారి ఎదురుచూడాల్సి వచ్చేదని హరీష్ రావు గుర్తు చేశారు. గీతారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో బిందెలతో రోడ్డెక్కి నిరసనలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి ఇంటికీ నల్లా నీళ్లు అందించి ఆడబిడ్డల నీళ్ల కష్టాలు తీర్చారని చెప్పారు.
తూప్రాన్‌ను మున్సిపాలిటీగా మార్చడం, ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయడం, ఫోర్ లైన్ రోడ్లతో పట్టణాన్ని హైవేలా అభివృద్ధి చేయడం కేసీఆర్ పాలనలోనే జరిగిందన్నారు. ఒకప్పుడు తూప్రాన్‌కు పిల్లనివ్వాలంటే భయపడేవారని, ఇప్పుడు తూప్రాన్‌కే పిల్లనివ్వాలనే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.
కేసీఆర్ పాలనలో పది లక్షల విలువలేని భూమిని కోటి రూపాయల స్థాయికి తీసుకెళ్లామని, కానీ రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు పాతాళానికి, బంగారం ధరలు ఆకాశానికి చేరాయని విమర్శించారు. తూప్రాన్‌లో కాంగ్రెస్ నాయకుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని, నర్సారెడ్డి--మైనంపల్లి వర్గాల మధ్య గొడవల వల్ల ప్రజలు నష్టపోతున్నారని ఆరోపించారు.
గత రెండేళ్లుగా తూప్రాన్ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటోందని, రోడ్లపై గుంతలు పడ్డా డాంబర్ వేసే పరిస్థితి లేదన్నారు. 50 పడకల ఆసుపత్రిలో డాక్టర్లు లేక రోగులను మెదక్, గజ్వేల్‌కు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశారని, 26 నెలల్లో ఒక్కో మహిళకు రూ.65 వేల బాకీ పడిందన్నారు. తులం బంగారం, కల్యాణ లక్ష్మి చెక్కులు నిలిపివేశారని, పెన్షన్లు, రైతుబంధు, బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్, గొర్రెల పంపిణీ, చేప పిల్లలు, దళిత బంధు వంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టిందని విమర్శించారు.
బీజేపీ నాయకులు కూడా తూప్రాన్‌కు ఏమీ చేయలేదని, ఒక్క హాస్పిటల్ కూడా కట్టించలేదని అన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలు అడిగితే ముఖ్యమంత్రి అసభ్యంగా మాట్లాడుతున్నారని తీవ్రంగా తప్పుబట్టారు.
ఈ ఎన్నికల్లో కౌన్సిలర్లను గెలిపించాలని, ఐదేళ్ల తర్వాత మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే వస్తుందని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. తూప్రాన్ అభివృద్ధి బాధ్యత తనదేనని, ఏ సమస్య వచ్చినా తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# దేశ సాంకేతిక రంగంలో మలుపురాయి



అమరావతి, నేటిధాత్రి:
ఏపీ రాజధాని అమరావతి.. ప్రపంచస్థాయి క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా రూపుదిద్దుకునే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చరిత్రాత్మక ముందడుగు వేశారు. శనివారం తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి పునాదిరాయి పడింది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' ప్రాజెక్ట్ రాష్ట్రానికి, దేశానికి మైలురాయిగా నిలవనుంది. భారతదేశంలోనే మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌కు అమరావతి వేదిక కానుంది.
క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, ఉత్పత్తులు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ విస్తృత అవకాశాలు ఉంటాయి. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలబెట్టాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఈ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకోసిస్టమ్ విస్తరణ, లక్షలాది మంది యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందుబాటులోకి వస్తాయి. ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తిచేసి, డిసెంబర్‌లోపు క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.
క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా సామాన్యుడి జీవితంలో గణనీయమైన మార్పులు వస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. దీంతో ఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతం కానున్నాయి. వ్యవసాయంలో వాతావరణ అంచనాలు, నీటి వినియోగం, దిగుబడి అంచనాలు కచ్చితంగా ఉండటం, బ్యాంకింగ్ డిజిటల్ లావాదేవీల భద్రత పెరగడం వంటి అనేక ప్రయోజనాలు లభించనున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రపంచంలోని బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి క్వాంటమ్ కేంద్రాలతో సమానంగా నిలవనుంది. భవిష్యత్తులో అమరావతి.. క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకి ప్రపంచ కేంద్రంగా మారనుందని ప్రభుత్వ వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్‌ను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.
క్వాంటమ్ వ్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహా ఏపీ మంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్, తాడికొండ ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు నకిలీ డీఎస్పీ టోకరా

- ఉద్యోగాల పేరుతో లక్షల్లో వసూళ్లు
- అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు

విశాఖపట్నం, నేటిధాత్రి:
పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి అమాయకుల నుంచి లక్షలు కొట్టేశాడో దుర్మార్గుడు. చెల్లుబోయిన లోచన కుమార్ అనే వ్యక్తి నకిలీ డీఎస్పీ వేషంలో లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడ్డాడు. ఈ వ్యవహారం ప్రస్తుతం.. విశాఖ నగరంలో సంచలనం సృష్టిస్తోంది. 2019 నుంచి 2026 వరకు తాను డీఎస్పీ, ఎస్పీ అని చెబుతూ పలు మోసాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై విశాఖ పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేపట్టారు. నెల్లూరు డీటీసీ(డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్)లో గెస్ట్ ఫ్యాకల్టీగా వెళ్లిన నకిలీ డీఎస్పీ.. పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. నెల్లూరులో దొరికిన నకిలీ డీఎస్పీని విశాఖపట్నానికి తీసుకువచ్చారు పోలీసులు. గ్రూప్ 1 పరీక్షల్లో సత్తా చాటినట్లు లోచన కుమార్ పలు పత్రికల్లో ఫేక్ ప్రచారాలు చేశాడు. అతడిపై విశాఖ సిటీ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ పీఎస్‌లో రెండు కేసులు, ఎంవీపీ పీఎస్, మల్కాపురం పీఎస్, ఫోర్త్ టౌన్ పీఎస్‌లలో చీటింగ్, ఎక్స్‌టార్షన్, జాబ్ ఫ్రాడ్ వంటి కేసులపై ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి. సివిక్ సెంటర్ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్నట్లు సోషల్ మీడియాలో బిల్డప్ ప్రచారాలకు దిగాడు. లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం పోలీసులు విచారణ చేపట్టారు. నకిలీ డీఎస్పీ లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం నగర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇతనికి సహకరించిన వ్యక్తులు ఇంక ఎవరైనా ఉన్నారా, నగదు లావాదేవీలు ఎవరెవరి ఖాతాల్లోకి వెళ్లాయా అని ఆరా తీస్తున్నారు. ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నాయా అనే కోణాల్లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ కేసు నేపథ్యంలో పోలీసులు అభ్యర్థులకు ముఖ్య సూచనలు చేస్తున్నారు. పోలీస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరు డబ్బులు అడిగినా వెంటనే అప్రమత్తంగా ఉండాలని, అధికారిక నోటిఫికేషన్లు, నియామక పక్రియల ద్వారానే ఉద్యోగాలు వస్తాయని పోలీసులు గుర్తు చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి డబ్బులడిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# సైబర్ నేరాలపై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

## 9 కేసుల ఛేదన...12 మంది నిందితుల అరెస్టు



హైదరాబాద్, నేటిధాత్రి:
సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 5 వరకు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తులో భాగంగా మొత్తం 9 సైబర్ క్రైమ్ కేసులను విజయవంతంగా ఛేదించి, దేశంలోని పలు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 12 మంది నిందితులను అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపారు. ఈ అరెస్టుల్లో అత్యధికంగా 7 అరెస్టులు ట్రేడింగ్ మోసాలకు సంబంధించినవని తెలిపారు. మొత్తం కేసుల్లో ట్రేడింగ్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, పార్ట్‌టైం జాబ్ ఫ్రాడ్, మ్యాట్రిమోనీ ఫ్రాడ్ వంటి వివిధ రకాల సైబర్ నేరాలు ఉన్నట్లు వెల్లడించారు. అదే సమయంలో బాధితులకు ఊరట కలిగించే విధంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్ 58 కేసుల్లో 406 రిఫండ్ ఆర్డర్లను సాధించిందని డీసీపీ తెలిపారు. వీటి ద్వారా మొత్తం రూ.1,04,17,082/- రూపాయలను బాధితులకు తిరిగి చెల్లించనున్నట్లు చెప్పారు. ఇది సైబర్ నేరాలపై కఠిన చర్యలతో పాటు బాధితుల ఆర్థిక పరిరక్షణకు పోలీస్ శాఖ ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ దర్యాప్తులో కీలకంగా వెలుగులోకి వచ్చిన కేసుల్లో ఒకటిగా రూ22.80 లక్షల జాబ్ ఫ్రాడ్ కేసు ఉ ందని డీసీపీ వివరించారు. ఈ కేసులో నిందితులు ఒక ప్రముఖ ఎంఎన్‌సీలో సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి బాధితుడి నుంచి రూ 20,80,007/- తీసుకున్నారని తెలిపారు. నిందితుడు జాబ్ పోర్టల్ ఉద్యోగిలాగా నటిస్తూ దరఖాస్తు, ఇంటర్వ్యూ, ప్రాసెసింగ్ ఛార్జీల పేరుతో డబ్బు వసూలు చేశారని, డబ్బు తీసుకున్న తర్వాత అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వకుండా, రీఫండ్ కూడా చేయకుండా పూర్తిగా స్పందించడం మానేశారని వివరించారు. ఈ కేసులో ప్రధాన నిర్వాహకుడైన పురుషోత్తం శర్మతో పాటు, కమిషన్ ఆధారంగా సిమ్ కార్డులు మరియు బ్యాంకు ఖాతాలు సరఫరా చేసిన కుల్దీప్ కుమార్ సునీల్ అనే ఇద్దరు ఢిల్లీకి చెందిన నిందితులను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నిందితులు మోసపోయిన మొత్తాన్ని అనేక బ్యాంకు ఖాతాల కు మళ్లించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ప్రజలు ఉద్యోగాలు, పెట్టుబడుల పేరుతో సోషల్ మీడియా లేదా జాబ్ పోర్టల్స్ ద్వారా వచ్చే ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీపీ టి. సాయి మనోహర్ సూచించారు. ఉద్యోగ దరఖాస్తులు, ఇంటర్వ్యూలు లేదా అపాయింట్‌మెంట్‌ల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బు చెల్లించవద్దని, నిజమైన కంపెనీలు ముందస్తుగా రుసుములు వసూలు చేయవని గుర్తుంచుకోవాలని తెలిపారు. వ్యక్తిగత వివరాలు లేదా చెల్లింపులు చేసే ముందు అధికారిక వెబ్‌సైట్లు లేదా సంబంధిత హెచ్‌ఆర్ విభాగాల ద్వారా ధృవీకరణ చేసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని డీసీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999